Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..




epaper.telanganaveena.com | సంపుటి :2 | సంచిక: 44 | హైదరాబాద్ | 05 మంగళవారం, నవంబర్ 2024 | పేజీలు: 8 | రూ.3/-

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



హైదరాబాద్,నవంబర్4(తెలంగాణవీణ): మెరుగైన ఫర్నిచర్, ల్యాబ్స్‌పై ఉపాధ్యాయులు దృష్టి పెట్టాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉన్నారన్నారు. విద్యానగర్ జామై ఉస్మానియా పాఠశాలకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బెంచీలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రైవేటు బడులకు దీటుగా ప్రభుత్వ బడుల్లో సౌకర్యాలు పెరగాలన్నారు. సర్కారు బడుల అభివృద్ధికి సమాజమంతా బాధ్యత తీసుకోవాలని సూచించారు. కర్నాటక, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వాల వైఫల్యం కనిపిస్తోందన్నారు దివాళకోరు, దగాకోరు రాజకీయాలు చేయడం కాంగ్రెస్‌కు అలవాటుగా మారిందన్నారు. అమలు కానీ హామీలు ఇవ్వడం కాంగ్రెస్‌కు అలవాటుగా మారిందని కిషన్ రెడ్డి చురకలంటించారు. ఇచ్చిన హామీలకే గతిలేదని, కొత్తగా మళ్లీ హామీలిస్తున్నారన్నారు. కర్నాటకలో హామీలు అమలు చేయలేక చేతులెత్తేశారని ఎద్దేవా చేశారు. తెలంగాణలో అనేక వాగ్దానాలతో కాంగ్రెస్ అధికారులోకి వచ్చిందని దుయ్యబట్టారు. డిక్లరేషన్, గ్యారంటీల పేరుతో గారడీ చేశారని కిషన్ రెడ్డి ధ్వజమెత్తారు.

## ట్రంప్, కమలా హారిస్ మధ్య పోటాపోటీ





- నేడే అమెరికా అధ్యక్ష ఎన్నికలు
- గెలుపోటములపై స్వల్ప తేడా అంటున్న విశ్లేషకులు
- న్యూయార్క్ రాష్ట్రంలో బెంగాలీ లోనూ బ్యాలెట్

**నవంబర్ 5న ఓటింగ్**

న్యూయార్క్,నవంబర్4(తెలంగాణవీణ): ఇప్పుడు అందరి దృష్టి అమెరికా అధ్యక్ష ఎన్నికలపైనే ఉంది. నవంబర్ 5న అంటే మంగళవారమే ఓటింగ్ జరుగగనుంది. అధ్యక్ష ఎన్నికలు తుది దశకు చేరుకోగానే ఇప్పుడు అందరి దృష్టి స్వింగ్ స్టేట్స్ పైనే ఉన్నాయి. అమెరికా ఎన్నికల ఫలితాలను మూడు రకాల రాష్ట్రాలు నిర్ణయిస్తాయి. వీటిని రెడ్, బ్లూ, స్వింగ్ స్టేట్స్ అంటారు. 1980 నుంచి రిపబ్లికన్స్ విజయం సాధిస్తున్న వాటిని రెడ్ స్టేట్స్ అంటారు. అలాగే 1992 నుంచి డెమోక్రాట్లకు అనుకూలంగా ఉన్న రాష్ట్రాలను బ్లూ స్టేట్స్ అంటారు. ఇక స్వింగ్ స్టేట్స్ లో రెండు పార్టీల మధ్య గెలుపోటములు దోబూచులాడుతాయని భావిస్తారు. ఈసారి ఎవరు గెలిచినా స్వల్ప మెజారిటీతోనే గెలువనున్నారు. ఎందుకంటే పోటీ చాలా తీవ్రంగా ఉన్నది. రాయిటర్స్, ఐపిఎస్ఓఎస్ పోల్ గత వారం అక్టోబర్ 29న ప్రచురించిన దాని ప్రకారం కమలా హారిస్ కే ఆధిక్యత ఉంది. సింగిల్ పర్సంటేజ్ ఆధిక్యతతో డెమోక్రట్లు ఉన్నారు.

## కేంద్రమంత్రులు రాష్టానికి చేసిందేమీ లేదు

- ఆనాడు సర్పంచ్‌లను మోసం చేసి.. నేడు వారితో కలిసి ధర్నాలు చేయడమా
- బిఆర్ఎస్ తీరుపై మండిపడ్డ మంత్రి పొన్నం
- బకాయిలను మార్చిలోగా చెల్లిస్తామని హామీ



2



## విజయ్ వ్యాఖ్యలపై సీఎం స్టాలిన్ మండిపాటు

చెన్నై, నవంబర్ 4 (తెలంగాణవీణ) : తమిళ స్టార్ నటుడు విజయ్ దళపతి రాజకీయ పార్టీని స్థాపించిన విషయం తెలిసిందే. తమిళగ వెట్రి కళగం పేరుతో పార్టీని ప్రకటించారు. గత నెల తొలిసారి భారీ బహిరంగ సభను కూడా నిర్వహించారు. ఈ క్రమంలోనే ఆదివారం తమ పార్టీ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఇందులో 26 తీర్మానాలను ఆమోదించారు. ముఖ్యంగా 'వన్ నేషన్, వన్ ఎలక్షన్', నీట్‌ను తీవ్రంగా వ్యతిరేకించారు. ఇదే సమయంలో తమిళనాడులో అధికారంలో ఉన్న డీఎంకే ప్రభుత్వంపై విజయ్ తీవ్ర స్థాయిలో విమర్శలు



2

## లాక్కున్న భూములను తిరిగి ఇచ్చే బాధ్యత మాదే

- జార్ఖండ్‌లో హోరెత్తిన ప్రచారం
- ఆదివాసీల సంక్షేమానికి కట్టుడి ఉన్నాం
- పదేళ్లలో 25కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశాం
- జార్ఖండ్‌ను వ్యతిరేకించిన ఆర్జెడితో జెఎంఎం పొత్తు
- ఇక రాష్ట్రంలో అధికారం తమదే అన్న మోడీ
- ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రధాని

రాంచీ,నవంబర్4 (తెలంగాణవీణ): ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రచారం హోరెత్తుతోంది. అధికార, విపక్ష పార్టీల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. తాజాగా ప్రధాని నరేంద్ర మోదీ చాయిబసలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో పాల్గొని విపక్షాలపై తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. ఝార్ఖండ్‌లో కాంగ్రెస్, ఆర్జేడీ ఆదివాసీలపై అనాగరిక నేరాలకు పాల్పడ్డాయని ధ్వజమెత్తారు. ఆనాడు ఝార్ఖండ్ ఏర్పాటును ఆర్జేడీ వ్యతిరేకించిందన్న ప్రధాని.. ఇప్పుడు జేఎంఎం దాని ఒళ్లో కూర్చొందంటూ చురకలంటించారు. ఈ సారి రాష్ట్రంలో అత్యధిక సీట్లు గెలుచుకొని చరిత్ర లిఖిస్తామని ప్రధాని ఆశాభావం వ్యక్తం చేశారు.ఝార్ఖండ్‌ [illegible] ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే చొరబాటుదారులను అడ్డుకొనేందుకు తగిన చర్యలు తీసుకుంటామని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు. అక్రమంగా లాక్కున్న భూమిని తిరిగి ఆదివాసీ మహిళల పేర్లపై బదలాయించేలా చట్టాన్ని తీసుకొస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్లు రద్దు చేసి ఓటు బ్యాంకుకు అప్పగించేందుకు చూస్తోందని, ఓటు బ్యాంకు కోసం ఝార్ఖండ్ జనాభా మార్చే విషయంలో జేఎంఎం–కాంగ్రెస్ కుట్రలు చేస్తున్నాయని ప్రధాని ఆరోపించారు. పేదల కష్టాలను దగ్గర నుంచి చూశానన్న మోదీ.. అందుకే పదేళ్లలో పేదల కోసం పథకాలు అమలు చేస్తున్నామ న్నారు. ఈ పథకాల ఫలితంగానే పదేళ్లలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని తెలిపారు. కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు మాత్రం చాలా కాలంగా ఆదివాసీ సమాజాన్ని పేదరికంలోనే ఉంచాయని ఆక్షేపించారు. ఝార్ఖండ్‌లో పేదరిక నిర్మూలనకు భాజపా కట్టుబడి ఉందన్నారు. ఎన్డీయే కూటమి ప్రచారంలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం రాష్ట్రంలోని ఛాయ్‌బస పట్టణంలో ఎన్నికల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే కూటమి జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో తప్పకుండా విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో తనకు ఇది రెండవ ర్యాలీయే అయినప్పటికీ గెలుపుపై ఇప్పటికే నమ్మకం కుదిరిందని ఆయన వ్యాఖ్యానించారు. ఎన్నికల ప్రచారం కోసం తొలిసారి ఇక్కడి వచ్చాను. ఇది నాకు రెండవ ఎన్నికల ర్యాలీ. ఈ రెండు ర్యాలీలు చూసిన తర్వాత.. చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా సగాని కంటే ఎక్కువ సీట్లను బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే కూటమి గెలుచు కుంటుందని నేను నమ్మకంతో చెప్పగలను అని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. గిరిజన సోదర, సోదరీమణుల ఆకాంక్షలకు అనుగుణంగా బీజేపీ ఏవిధంగా పనిచేస్తోందో మోదీ ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఇక కేంద్రంలో బీజేపీ తొలిసారి ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పుడు గిరిజన సమాజం కోసం ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిందని ప్రస్తావించారు. గిరిజన అక్కచెల్లెళ్లు, అన్నదమ్ముళ్ల ఆత్మ గౌరవమే బీజేపీకి అత్యంత ముఖ్యమైనదని మోదీ అన్నారు. అందుకే తొలిసారి కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పుడు గిరిజనుల కోసం రాష్ట్రాన్ని ఇచ్చామని అన్నారు.

## ఏడాదికి ఇక మిగిలింది 35 రోజులే

- ప్రజాపాలనలో ఇచ్చిన హామీలు ఏమయ్యాయి
- రాహుల్ సమాధానం చెప్పాలన్న కెటిఆర్
- ట్విట్టర్ వేదికగా ప్రశ్నల సంధింపు



02

## ఎక్కడిక్కడే మాజీ సర్పంచ్‌ల అరెస్ట్

పెండింగ్ బిల్లుల కోసం చలో హైదరాబాద్

మద్దతుగా బిఆర్ఎస్ నేతల ఆందోళన

హరీష్ రావు తదితరుల అరెస్ట్- అరెస్ట్‌లను ఖండించిన కెటిఆర్ తదితరులు

2



# బాధ్యత మాదే

మొదటి పేజీ తరువాయి

ఢిల్లీ నుంచి పని చేసే అవకాశం అటల్ బిహారీ వాజ్‌పేయికి దక్కిందని, ఆయన హయాంలోనే గిరిజన రాష్ట్రాలు ఏర్పడ్డాయని మోదీ గుర్తుచేశారు. ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్ వాజ్‌పేయి హయాంలోనే ఏర్పాటు అయ్యాయని మోదీ చెప్పారు. ఇక రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడిన వెంటనే సమస్యల పరిష్కారంపై దృష్టిసారిస్తామని మోదీ హామీ ఇచ్చారు. ధరలు తగ్గించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఇక చట్టవిరుద్ధంగా గిరిజన కూతుళ్ల నుంచి గుంజుకున్న భూములను వెనక్కి ఇప్పిస్తామని మోదీ హామీ ఇచ్చారు. జార్ఖండ్ రాష్ట్ర గుర్తింపును మసక బార్చుతున్నారని జేఎంఎం-కాంగ్రెస్-ఆర్జేడీ కూటమిపై మోదీ తీవ్ర విమర్శలు గుప్పించారు. జార్ఖండ్ గుర్తింపు మార్చివేసే కుట్ర జరుగుతోందని మోదీ అన్నారు. రాష్ట్రంలో చొరబాటుదారులకు జేఎంఎం-కాంగ్రెస్- ఆర్జేడీ మద్దతిస్తున్నాయని అన్నారు. చొరబాటుదారులే వారి అతిపెద్ద ఓటు బ్యాంక్. జేఎంఎం, కాంగ్రెస్ పార్టీలు చొరబాటుదారుల కోసం ఫేక్ సర్టిఫికేట్లు తయారు చేస్తున్నాయి. గిరిజన ఆడబిడ్డలను చొరబాటుదారులు టార్గెట్‌గా చేసుకుంటున్నారు. ఆడ కూతుళ్ల నోటి కాడా కూడు, భూమి లాక్కుంటున్నారు. అంతేకాదు జేఎంఎం, కాంగ్రెస్ కూటమి స్కూళ్లు, కాలేజీలు, యూనివర్సిటీలను మైనారిటీ ఇన్‌స్టిట్యూషన్లను ప్రకటిస్తున్నాయి. ఈ విద్యా సంస్థల్లో దళితులు, గిరిజనులు, ఓబీసీల రిజర్వేషన్లకు ముగింపు పలుకుతున్నాయని నరేంద్ర మోదీ పేర్కొన్నారు.మాజీ ఎమ్మెల్యే సీతా సోరెన్‌ను అవమానించడం ద్వారా కాంగ్రెస్ పార్టీ దేశంలోని మహిళలను కించపరిచిందన్నారు. జేఎంఎం నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం యువతను రిక్రూట్‌మెంట్ మాఫియాకు అప్పగించి.. పేపర్ లీక్‌లతో వారి భవిష్యత్తు నాశనం చేస్తోందని మోదీ మండిపడ్డారు. ఆదివాసీల సంక్షేమానికి ప్రత్యేక మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయాలని కూడా కాంగ్రెస్ ఆలోచించలేదని.. ఈ పని ఎన్డీయే చేసిందన్నారు.

మొదటి పేజీ తరువాయి

## టంప్, కమలా హారిస్ మధ్య పోటాపోటీ

డెమోక్రాట్లు 44 శాతం, రిపబ్లికన్లు 43 శాతం మేరకు ఓట్లు పొందనున్నారని అంచనా. ఓ సర్వే ప్రకారం స్వింగ్ స్టేట్స్ అరిజోనా, జార్జియా, మిచిగాన్, నెవడా, నార్త్ కరోలినా, పెన్సిల్వేనియా, విస్కాన్సిన్ లలో రిపబ్లికన్ నామినికే మొగ్గ ఉంది. అమెరికాలో ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త నేట్ సిల్వర్ తాజాగా తన అంచనాలను వెల్లడించారు. ట్రంప్-హారిస్‌ల మధ్య హోరాహోరీ పోరు తప్పదన్నారు. అయితే కొంచెం మొగ్గ మాత్రం రిపబ్లికన్ల వైపే ఉందని చెప్పారు. ఈమేరకు న్యూయార్క్ పోస్టు కథనం ప్రచురించింది. సిల్వర్ మోడల్ అంచనాల ప్రకారం ట్రంప్‌నకు ఎలక్టోరల్ కాలేజ్‌లో 51.5 శాతం ఓట్లు లభించే అవకాశం ఉన్నట్లు వెల్లడించారు. హారిస్ వైపు 48.1శాతం మంది మొగ్గు చూపుతున్నారన్నారు. ఈసందర్భంగా నేట్ సిల్వర్ మాట్లాడుతూ.. న్యూయార్క్ టైమ్స్ స్వింగ్ స్టేట్స్ పోల్స్ హారిస్‌కు సానుకూలంగా ఉన్నా.. అద్భుతంగా మాత్రం లేవు. అలానే మార్నింగ్ కన్‌స్టలెంట్‌వి ట్రంప్‌నకు మంచిగానే ఉన్నా.. అమోఘంగా లేవు. ఇది పూర్తిగా హోరాహోరీ పోరే అని విశ్లేషించారు. రిపబ్లికన్లకు పట్టున్న అయోవాలో ట్రంప్ వెనుకంజలో ఉన్నారంటూ సె÷-జలెర్ సర్వే శనివారం ప్రకటించడాన్ని నేట్ సిల్వర్ ప్రస్తావించారు. ఆ ఒక్క రాష్ట్రంతో అధ్యక్ష పదవి వచ్చే అవకాశం లేదన్నారు. ఆదివారం ఉదయం వరకు సిల్వర్ తాను చేపట్టిన నేషనల్ పోలింగ్ యావరేజ్‌ను విడుదల చేశారు. దీనిలో దేశవ్యాప్తంగా చూసుకొంటే హారిస్‌కు 48.5శాతం ఓట్లు రాగా.. ట్రంప్‌నకు 47.6శాతం ఓట్లు లభించాయి. కానీ, స్వింగ్‌స్టేట్స్ అయిన నార్త్ కరోలినా, పెన్సిల్వేనియా, నెవడా, జార్జియా, అరిజోనాల్లో ట్రంప్ స్వల్ప ఆధిక్యంలో ఉన్నట్లు పేర్కొన్నారు. హారిస్‌కు మిషిగన్, విస్కాన్సిన్‌లో ఆధిక్యం చూపుతు న్నట్లు పేర్కొన్నారు. ఇకపోతే అమెరికా అధ్యక్ష ఎన్నికలను ప్రపంచ దేశాలు ఆసక్తిగా గమనిస్తున్నాయి. ఇప్పటికే ముందస్తు ఓటింగ్ మొదలుకాగా.. నవంబర్ 5న పోలింగ్ జరగనుంది. ఓటర్లకు సౌలభ్యంగా ఉండేందుకు ఆయా రాష్ట్రాలు వివిధ భాషల్లో బ్యాలెట్‌లను అందుబాటులో ఉంచుతున్నాయి. ఈ క్రమంలో న్యూయార్క్ రాష్ట్రం ఇంగ్లిష్‌కు అదనంగా మరో ఐదు భాషల్లో వీటిని ముద్రించగా.. అందులో భారతీయ భాష 'బెంగాలీ' ఉండటం విశేషం. ఎన్నికల ప్రక్రియలో ఇంగ్లిష్ కాకుండా మరో నాలుగు భాషలకు చోటు కల్పించారు. చైనీస్, స్పానిష్, కొరియన్, బెంగాలీ భాషల్లో బ్యాలెట్ అందుబాటులో ఉందని న్యూయార్క్ రాష్ట్ర ఎన్నికల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మైఖేల్ జే రియాన్ పేర్కొన్నారు. ఇక్కడ స్థిరపడిన వారికి ఇంగ్లిష్ తెలిసినప్పటికీ మాతృ భాషలో అందుబాటులో ఉండటం ఆయా ప్రాంతాల వారికి సంతోషకర అంశమన్నారు. అయితే, భారత్‌లో అనేక భాషలున్నప్పటికీ గతంలో కోర్టులో వేసిన ఓ దావా వల్ల ఎన్నికల ప్రక్రియలో బెంగాలీకి చోటు లభించింది. ఎన్నికల నిర్వహణలో అనేక దేశాలు ఏకీకృత వ్యవస్థను అనుసరిస్తున్నప్పటికీ అమెరికా మాత్రం ఇందుకు భిన్నం. ప్రచార చట్టాలను ఫెడరల్ ఎలక్షన్ కమిషన్ పర్యవేక్షిస్తుండగా.. ఎన్నికల ప్రక్రియను మాత్రం ఆయా రాష్ట్రాలు చూసుకుంటాయి. బ్యాలెట్ పేపర్ల ముద్రణ, పోలింగ్ సమయం, కౌంటింగ్ ప్రక్రియకు ఆయా రాష్ట్రాలు ప్రత్యేక నిబంధనలను పాటిస్తాయి.

మొదటి పేజీ తరువాయి

## ఏడాదికి ఇక మిగిలింది 35 రోజులే

హైదరాబాద్,నవంబర్4(తెలంగాణవీణ):

అలవికాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శనాస్త్రాలు సంధించారు. వంద రోజుల్లో ప్రతి గ్యారెంటీ నెరవేరుతందని చెప్పిన మోసగాళ్లకు కౌంట్ డౌన్ స్టార్ట్ అయ్యిందని హెచ్చరించారు. ఇప్పటి వరకు 330 రోజులు ముగిశాయని, ఏడాది నిండడానికి ఇంకా 35 రోజులే మిగిలిందన్నారు. కాంగ్రెస్ హామీలపై ఢిల్లీ బాబు రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. చెప్పిన హామీలన్నీ బూడిదలో పోసిన పన్నీరుగానే మిగిలాయని, చెప్పని మూసీలో లక్షల కోట్ల మూటలయ్యాయని మండిపడ్డారు. ఏడాది కాలమంతా అటెన్షన్ డైవర్షన్‌తో మూసీ సర్కార్ పబ్బం గడిపిందని విమర్శించారు. ఈ ప్రజా పాలనలో ధర్నాలు, రాస్తారోకోలు తప్ప చెప్పుకోవడానికి ఏమున్నదని ప్రశ్నించారు. వంద రోజుల్లో నెరవేరుతుంది ప్రతి గారంటీ' అని చెప్పిన మోసగాళ్లకు కౌంట్ డౌన్ స్టార్ట్ అయ్యిందంటూ కెటిఆర్ ట్వీట్ చేశారు. మూడు వందల ముప్పై రోజులు ముగిసింది, ఏడాది నిండడానికి 35 రోజులే మిగిలింది! ఏడాదికి 35 రోజులు మాత్రమే మిగిలింది-2 లక్షల జాబ్ లు ఎక్కడ అంటున్నారు నిరుద్యోగులు. ఎకరాకు రూ.15000 రైతు భరోసా ఏమైంది అంటున్నారు రైతన్నలు. పెంచిన రూ.4,000 పెన్షన్ ఎక్కడంటున్నారు అవ్వ తాతలు, నెల నెల ఇస్తామన్న రూ.2500 ఎక్కడబోయాయి అంటున్నారు అడబిడ్డలు. చి ఇస్తామన్న రూ.6,000 పెన్షన్ ఎక్కడని నిలదీస్తున్నారు దివ్యంగా అన్నలు,అక్కలు. ఉద్యోగులు మా పీఆర్సీ ఎక్కడ, మా డీఏలు ఎక్కడని సమ్మెలకు సై అంటున్నారు. కౌలు రైతులు రూ.15000 ఎక్కడ, రైతు కూలీలు రూ.12000 ఎక్కడ అంటున్నారు. తులం బంగారం ఎక్కడా అంటున్నారు మా బంగారు తల్లులు. చెప్పిన హామీలన్నీ బూడిదలో పన్నీరయ్యే ? చెప్పని మూసీలో లక్షల కోట్ల మూటలాయే. ఏముంది ఈ ప్రజా పాలనలో గర్వకారణం ధర్నాలు,రాస్తారోకోలు తప్ప?జవాబు చెప్తావా ఢిల్లీ బాబు రాహుల్ గాంధీ?' అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

మొదటి పేజీ తరువాయి

## విజయ్ వ్యాఖ్యలపై సీఎం స్టాలిన్ మండిపాటు

స్టాలిన్ ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చలేదని ఆరోపించారు. డీఎంకే ఎన్నికల మేనిఫెస్టో అధికారాన్ని చేజిక్కించుకోవాలనే ఉద్దేశంతో అబద్ధాలతో నిండిపోయిందని వ్యాఖ్యానించారు. అయితే, విజయ్ వ్యాఖ్యలపై సీఎం స్టాలిన్ తాజాగా స్పందించారు. ఎన్నికల హామీలను చాలా వరకూ నెరవేర్చినట్లు స్పష్టం చేశారు. 'మా ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చలేదని కొందరు వాదిస్తున్నారు. మేము చేసిన వాగ్దానాలన్నీ నెరవేర్చాం. మిగిలిని ఒకటి లేదా రెండు త్వరలోనే అమలు చేస్తాం' అని స్పష్టం చేశారు. ఇదే సమయంలో విజయ్‌పై స్టాలిన్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. 'కొత్త పార్టీలను ప్రారంభించే వారంతా డీఎంకే పతనం గురించి మాట్లాడుతున్నారు. దాని గురించి మాకు ఆందోళన లేదు. విమర్శలను మేం పట్టించుకోం. వారిని మాధానాలిచ్చి మా సమాయన్ని వృథా చేసుకోవాలనుకోవడం లేదు. ప్రజల ప్రయోజనం కోసం పనిచేయడమే మా పని. నాలుగేళ్ల ప్రభుత్వ విజయాల గురించి ఆలోచించాలని వారికి నేను వినమ్రంగా చెప్పాలనుకుంటున్నాను' అని స్టాలిన్ పేర్కొన్నారు.

# ఎక్కడిక్కడే మాజీ సర్పంచ్‌ల అరెస్ట్

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్,నవంబర్4(తెలంగాణవీణ):

పెండింగ్ బిల్లులు విడుదల చేయాలంటూ తెలంగాణలో మాజీ సర్పంచులు పోరుబాట పట్టారు. సీఎం రేవంత్‌రెడ్డికి వినతి పత్రం ఇచ్చేందుకు హైదరాబాద్ చేరుకుని ఓ హోటల్‌లో సమావేశమయ్యారు. అనంతరం హోటల్ బయటకు వచ్చిన వారిని పోలీసులు అరెస్టు చేశారు. ఛలో హైదరాబాద్‌కు పిలుపునిచ్చారు.మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపట్టిన వారిని ఎక్కడికక్కడ పోలీసులు అరెస్ట్ చేశారు. తమ సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డి ఇంటికి వెళ్లి వినతి పత్రం ఇవ్వనున్నామని ప్రకటించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా మాజీ సర్పంచులను పోలీసులు ఎక్కడికక్కడ అరెస్టులు చేసారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని ఓ హోటల్‌లో సమావేశమైన మాజీ సర్పంచులను అదుపులోకి తీసుకున్నారు. దీంతో రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్, రాష్ట్ర ఉపాధ్యాక్షులు గుండి మధుసూదన్ రెడ్డి, రేపాక నాగయ్య, గుర్రాలదండి ఆంజనేయులు, దుంప ఆంజనేయులుతోపాటు పలువురు మాజీ సర్పంచులను అరెస్టు చేసి వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈ సందర్భంగా ధరాకు మద్దతగా వచ్చిన మాజీ మంత్రి హరీశ్ రావును అరెస్ట్ చేశారు పోలీసులు. మాజీ సర్పంచులకు మద్దతుగా తిరుమలగిరి పీఎస్ ముందు రోడ్డుపైన హరీశ్ రావుతో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు మండలి ప్రతిపక్ష నేత మధుసూధనాచారి, వేముల ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్యేలు కొత్త ప్రభాకర్ రెడ్డి, డాక్టర్ సంజయ్ తోపాటు పలువురు నిరసనకు దిగారు. దీంతో పోలీసులు వాళ్లను పీఎస్ కు తరలించారు.పెండింగ్ బిల్లులు చెల్లించాలంటూ ఛలో హైదరాబాద్‌కు మాజీ సర్పంచ్ లు పిలుపునిచ్చారు. అయితే హైదరాబాద్ కు వెళ్లకుండా మాజీ సర్పంచ్ లను ముందస్తుగా అరెస్ట్ చేశారు పోలీసులు . జగిత్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న పలువురు మాజీ సర్పంచులను అరెస్ట్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్లకు తరలించారు. మాజీ సర్పంచుల అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. సీఎంను కలిసేందుకు వచ్చిన వారిని అడ్డుకోవడం అప్రజాస్వామికమన్నారు. గ్రామాభివృద్ధి కోసం ఖర్చు చేసిన డబ్బు ఇవ్వాలని కోరితే అరెస్టులు చేస్తారా అని ప్రశ్నించారు. వారంతా అప్పులు తెచ్చి, ఆస్తులు అమ్మి, భార్యాపిల్లల బంగారం తాకట్టు పెట్టారన్నారు. ప్రజాపాలన అంటే ఊరికి సేవ చేసిన మాజీ సర్పంచులను అరెస్టు చేయడమేనా?అని ప్రశ్నించారు. బడా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తారు.. సర్పంచులకు చెల్లించరా? అని నిలదీశారు. మాజీ సర్పంచులను వెంటనే విడుదల చేయాలని.. బిల్లులు వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని కోరుతూ పోరుబాటకు పిలుపునిచ్చిన మాజీ సర్పంచ్‌లను రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడికక్కడ అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ మేరకు ఎక్స్‌లో మాజీ మంత్రి పోస్టు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వినతిపత్రం ఇవ్వాలని హైదరాబాద్‌కు వస్తే వారిని అడ్డుకోవడం, అక్రమంగా నిర్బంధించడం అప్రజాస్వామికమన్నారు. అప్పులు తెచ్చి, ఆస్తులు అమ్మి, భార్యా పిల్లల మీద ఉన్న బంగారం కుదువ పెట్టి గ్రామ అభివృద్ధి కోసం చేసిన డబ్బులు ఇవ్వాలంటే ప్రభుత్వం అరెస్టులు చేస్తోందని మండిపడ్డారు.ప్రజాపాలన అంటే ఊరికి సేవ చేసిన సర్పంచ్‌లను అరెస్టులు చేయడమేనా అని ప్రశ్నించారు. బడా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తూ, చిన్న పనులు చేసిన మాజీ సర్పంచ్‌లకు మాత్రం బిల్లులు చెల్లించక పోవడంలో ఆంతర్యం ఏమిటని నిలదీశారు. అక్రమంగా నిర్బంధించిన, అరెస్టులు చేసిన మాజీ సర్పంచ్‌లు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పెండింగ్ బిల్లులను తక్షణం చెల్లించాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని హరీష్‌రావు ఎక్స్‌లో పోస్టు చేశారు. పెండింగ్ బిల్లుల కోసం మాజీ సర్పంచులు ఏడాదిగా తిరుగుతున్నారని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. వారి కుటుంబాలను రోడ్డున పడేయడం దారుణమని పేర్కొన్నారు. శాంతియుతంగా నిరసన చేస్తున్న వారిని ఎందుకు అరెస్టు చేస్తున్నారని ప్రశ్నించారు. పల్లె ప్రగతి పేరుతో తాము చేపట్టిన కార్యక్రమానికి తూట్లు పొడిచారని కేటీఆర్ ఆరోపించారు. పెండింగ్ బిల్లులు విడుదల చేయాలన్న మాజీ సర్పంచులను అరెస్టు చేయడాన్ని మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఖండించారు. ప్రజాపాలన అని చెప్పుకుంటున్న కాంగ్రెస్, రేవంత్ సర్కార్ ఉదయం 4 గంటలకే వారిని అక్రమంగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్లలో బందించడం హేయమైన చర్య అన్నారు. అప్పులు తెచ్చి చేసిన పనులకు బిల్లులు అడిగితే అక్రమంగా అరెస్ట్ చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజలకు చేసిన పనులకే డబ్బులు ఇవ్వమంటే ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకు ఇంత కోపమొచ్చిదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌కు మాజీ సర్పంచులంటే ఎందుకింత కోమని విమర్శించారు. చిన్న కాంట్రాక్టర్లకు చెల్లించేందుకు డబ్బులు ఉండవు కానీ, బడా కాట్రాక్టులకు కమిషన్ల కోసం బిల్లులు చెల్లించేందుకు డబ్బులు ఉంటాయన్నారు. సర్పంచ్‌లకు బిల్లులు చెల్లించడానికి డబ్బులు లేవు కానీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాజగోపాల్ రెడ్డిలకు ఇవ్వడానికి, రూ.లక్షన్నర కోట్లతో మూసీ ప్రాజెక్ట్ చేపట్టడానికి రేవంత్ రెడ్డి దగ్గర డబ్బు ఉందని మండిపడ్డారు. పది నెలలుగా అడుగుతున్నా బిల్లులు చెల్లించకుండా సర్పంచ్‌లను ప్రభుత్వం వేధిస్తున్నదని చెప్పారు. ఇప్పటికే గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడింది, పారిశుద్ధ్యం పడకేసిందని విమర్శించారు. మాజీ సర్పంచ్‌ల బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అరెస్ట్ చేసిన మాజీ సర్పంచ్‌లను బేషరతుగా విడుదల చేయాలన్నారు.



మొదటి పేజీ తరువాయి

## కేంద్రమంత్రులు రాష్ట్రానికి చేసిందేమీ లేదు

హైదరాబాద్,నవంబర్4(తెలంగాణవీణ):

తెలంగాణలో సర్పంచ్‌లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వారికి తమ ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో పెట్టిన బకాయిలకు తాము భరోసా అని అన్నారు. అయితే బకాయిలు చెల్లించని వారే ఆందోళనకు దిగడం విడ్డూరంగా ఉందన్నారు. సర్పంచ్‌ల బకాయిలకు ప్రభుత్వం గ్యారంటీ ఇస్తుందని, రాజకీయ పార్టీల ట్రాప్‌లో పడవద్దన్నారు. గాంధీభవన్‌లో మంత్రి పొన్నం మీడియా ప్రతినిధులతో నిర్వహించిన ఇష్టాగోష్ఠిలో మాట్లాడారు. సర్పంచులకు మార్చిలోపు బకాయిలు చెల్లిస్తామన్నారు. వంద ఎలుకలు తిన్న పిల్లి మాదిరిగా భారాస నేతలు సర్పంచ్‌ల గురించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వంలో సర్పంచ్‌ల ఆత్మహత్యలకు కారణమైన వారే.. ఇప్పుడు ధర్నాలు చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. అయితే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి విషయం అందరికి తెలుసునని చెప్పారు. కాస్తా ఓపిక పట్టాలని ఈ సందర్భంగా సర్పంచులకు మంత్రి పొన్నం సూచించారు. వచ్చే ఏడాది మార్చిలోగా పూర్తి బకాయిలు చెల్లిస్తామని రైతులకు మంత్రి స్పష్టం చేశారు. సర్పంచుల బకాయిలు చెల్లించేందుకు తమ ప్రభుత్వం గ్యారెంటీ ఇస్తుందన్నారు. పొలిటికల్ పార్టీల ట్రాప్‌లో పడకండంటూ తెలంగాణలోని సర్పంచులకు ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ హితవు పలికారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలంగాణకు ఏం చేశారని మంత్రి ప్రశ్నించారు. రాష్ట్రంలో వరదలు సంభవించినప్పుడు రూ.10 వేల కోట్ల నష్టం వాటిల్లితే.. కేంద్రం కేవలం రూ.400 కోట్లే ఇచ్చిందని మండిపడ్డారు. ÷ూష్ట్రంలో వరద నష్టంపై నివేదికను కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు తమ ప్రభుత్వం అందజేసిందని గుర్తు చేశారు. అయితే వరదల వల్ల రూ. 10 వేల కోట్ల నష్టం జరిగితే.. కేంద్రం మాత్రం కేవలం రూ. 4 వందల కోట్లు మాత్రమే సాయం చేసిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రతిపక్ష బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై పొన్నం ప్రభాకర్ నిప్పులు చెరిగారు. రాష్ట్రం నుంచి మోదీ కేబినెట్‌లో ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ తెలంగాణకు ఏం ప్రయోజనాలు చేకూర్చారని ప్రశ్నించారు. కేంద్ర మంత్రిగా కిషన్ రెడ్డి మమ్మల్ని ప్రశ్నించే ముందు గత పదేళ్లలో ఏం చేశారో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర పర్యాటక శాఖ మంత్రిగా కిషన్ రెడ్డి చేసింది శూన్యమని ఆయన గుర్తు చేశారు. గత దశాబ్ద కాలంలో ఏం చేసిందో చెప్పాలంటూ కేంద్ర మంత్రులు జి.కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు మంత్రి పొన్నం ప్రభాకర్ సూటిగా సవాల్ విసిరారు. అమర వీరుల స్థూపం వద్ద చర్చకు రావాలని వారిద్దరకు పొన్నం ప్రభాకర్ ఈ సందర్భంగా సూచించారు. ఈ కేంద్ర మంత్రులు ఇద్దరిలో తెలంగాణ డీఎన్ఏ ఉంటే ఏమైనా చేసే వారని.. కానీ వారిలో అది లేదంటూ మంత్రి పొన్నం ఎద్దేవా చేశారు.మూసీ పరివాహక ప్రాంతాల ప్రజలను బిఅర్ఎస్ పార్టీ రెచ్చకొట్టే కార్యక్రమం ముగిశాక.. వారికి న్యాయం చేయడానికి తాము వెళతామన్నారు.

# 24 గంటల కరెంట్ ఘనత కెసిఆర్‌దే

## తప్పదోవ పట్టించేలా కాంగ్రెస్ ప్రచారం

## మండిపడ్డ మాజీమంత్రి హరీష్ రావు

హైదరాబాద్,నవంబర్4(తెలంగాణవీణ):

24 గంటల కరెంటు విషయంలో దేశాన్ని తప్పుదోవ పట్టిస్తున్న జాతీయ కాంగ్రెస్ వైఖరిపై సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. నవ్విపోదురు గాక, నాకేం సిగ్గు అన్నట్టుంది కాంగ్రెస్ పార్టీ తీరు ఉన్నదని ఎద్దేవా చేశారు. దేశంలో రైతులకు 24 గంటల ఉచిత కరెంటును అందించిన ఏకైక రాష్ట్రంగా తెలంగాణను నిలిపింది బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ అని చెప్పారు. 2018, జనవరి 1 నుంచే రాష్ట్రంలో అన్నదాతలకు 24 గంటల ఉచితంగా అందిస్తున్నామని చెప్పారు. కానీ, ఆ ఘనత కూడా తమదేనంటూ ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రాల్లో ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని విమర్శిచారు. గతంలో రైతులకు 24 గంటల ఉచిత కరెంటు దండగ అని, మూడు గంటల కరెంటు సరిపోతుందని రైతు వ్యతిరేక వైఖరిని ప్రకటించిన చరిత్ర రేవంత్ రెడ్డిది, కాంగ్రెస్ పార్టీదని మండిపడ్డారు. ఇప్పుడేమో ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రాల్లో ఓట్ల కోసం కేసీఆర్ అందించిన 24 గంటల ఉచిత కరెంటు ఘనతను తమ ఖాతాలో వేసుకుంటూ దేశవ్యాప్తంగా ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు విమర్శించారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో సాధించిన అభివృద్ధిని చూపించుకునే ముఖం లేక, తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ సాధించిన అభివృద్ధిని చూపించి ఓట్లు దండుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇది కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ వైఖరికి, మోసపూరిత విధానానికి మరో నిదర్శనమని చెప్పారు.

తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811

# వివేచన

శుష్క భిక్షులపై జాలి చూపవాయే
నీకు నిండు లాభము చేకూర్చుదుము గానీ
దండగ పనులు మేము మానమాయే

చేతులెత్తి నమస్కరించుటే గానీ
నీ దర్శన భాగ్యము లేదాయే
విగ్రహ రూపును గాంచుటే గానీ
నీ మూల విరాట్ రూపము ఎరుగమాయే

చేతులతో తడుముటయే గానీ
నీ స్పర్శనుభూతి తెలువగ లేదాయే
కాంక్షలన్నీ విన్నవించుకుంటేయే గానీ
నీ నోరు తెరిచి బదులు పలుకవాయే

పొడవాటి ముక్కుకు తాపడమే గానీ
నీ శ్వాసమేము తెలువగ రామాయే
పాదములు తాకి తృప్తి నోందుము గానీ
నీ కన్నులు తెరిచి చూడవాయే

భక్తి భ్రంతిలో నైవేద్యము పెట్టుదుము గానీ



డా. ఐ. చిదానందం

చరవాణి – 8801444335

# డాక్టర్ ఏఎస్ రావు జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి - ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**తెలంగాణవీణ, కాప్రా**

డా ఎ స్ రావు జయంతి వేడుకలు సోమవారం సౌత్ కమలానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించారు. 40 రోజులు గా జరుగుతున్నా జయంతి ముగింపు వేడుకలకు ఉప్పల్ ఎం ల్ ఎ బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిదిగ అజరైనారు, ఎం ల్ ఎ మాట్లాడుతు డా ఎ స్ రావు జీవితం అందరికి ఆదర్శం అన్నారు అయన శాస్త్రవేత్తగా చేసిన కృషి అభినందనీయ మన్నారు ఆయన చూపిన మార్గంలో అందరూ నడవాలి అన్నారు, డా రావు ఏర్పాటు చేసిన ఈ సి ఐ ల్ కంపెనీ వల్ల ఎన్నో కుటుంబాలుఆర్ధికంగా నిలబడ్డాయాన్నారు,డా ఎ స్ రావు జీవితం అందరికి గుర్తుండిపోయేవిధంగా ఉంటుంది అని లక్ష్మారెడ్డి అన్నాడు. ఈ కార్యక్రమంలో డా ఎ స్ రావు నగర్ డిజన్ కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, కమలానగర్ వెల్ఫర్ అసోసియేషన్ అధ్యక్షులు రాఘవరెడ్డి, యాదగారి, రమేష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# కాప్రా ప్రజావాణిలో 4 ఫిర్యాదులు . .

**తెలంగాణ వీణ ,కాప్రా**

కాప్రా సర్కిల్ కార్యాలయం లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో నాలుగు దరఖాస్తులు వచ్చాయని సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జగన్ తెలిపారు. ప్రజావాణిలో మొత్తం నాలుగు ఫిర్యాదులు వచ్చాయనీ, వాటిలో రెండు టౌన్ ప్లానింగ్ విభాగనికి చెందినవి కాగా, ఒకటి శానిటేషన్, మరొకటి రెవిన్యూ విభాగనికి చెందినవన్నారు. ఫిర్యాదులను పరిశీలించి తగిన చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.







# అంబేద్కర్ అభయ హస్తం అమలు చేయాలి

## కేవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు

**తెలంగాణవీణ, కాప్రా**

కాంగ్రేస్ ప్రభుత్వం ఎన్నికల కు ముందు దళితుల సంక్షేమం కోసం అంబేద్కర్ అభయ హస్తం పేరుతో 12లక్షల రూపాయలు ఇస్తామని ఇచ్చిన వాగ్దానం చిత్తశుద్ధితో అమలు చేయాలని కేవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .సోమవారం కమలానాగర్ ఎన్ వి భాస్కర్ రావు భవన్ లో కేవిపిఎస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్థాయి సమావేశం సంఘం జిల్లా అధ్యక్షులు ఎం కృపాసాగర్ అధ్యక్షత వహించారు ముఖ్యఅతిధిగా హాజరైన కేవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు మాట్లాడుతూ కేవిపిఎస్ విద్యార్థి సంఘాలు దశల వారిగా సాగించిన పోరాట ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ విద్యార్థుల మెస్ చార్జీలు పెంచుతూ జీవో నెంబర్ 9 విడుదల చేసిందన్నారు. ప్రీ మెట్రిక్ విద్యార్థులు 3 నుంచి 7తరగతుల విద్యార్థులకు 380రూ.లు 8 నుంచి 10 తరగతి విద్యార్థులకు 44%వా%రూపాయలు, పోస్ట్ మెట్రిక్ విద్యార్థులకు ఇంటర్ నుంచి పీజీ వరకు 600 రూపాయలు పెంచిందన్నారు. ఈ పెంపు పెరిగిన ధరల కనుగుణంగా లేదన్నారు . ప్రీ మెట్రిక్ 3నుండి 7 తరగతుల విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు 50 రూపాయలు నుండి 175 రూపాయలకు, 8 నుండి 10 తరగతి లకు 75 నుంచి 275 కు పెంచడం పట్ల వారు హర్ష వ్యక్తం చేశారు. విద్యార్థుల మెస్ ఛార్జీలపెంపు కోసం కేవీపీ ఎస్ దశల వారిగా అధ్యయన యాత్రలు సర్వే లు ధర్నా లు నిర్వహించిందన్నారు సమస్యల పరిష్కారంకోసం విద్యార్థులకు పోరాట మార్గం తప్ప మరో మార్గం లేదన్నారు . గత ప్రభుత్వం 10 సంవత్సరాల నుంచి విద్యార్థుల మెస్చార్జీలు పెంచలేదు ఈ ప్రభుత్వం కొంతమేరకైనా విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు, మెస్ చార్జీలు పెంచడానికి పెంచడం హర్షనీయమన్నారు . సమావేశంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి జే .చంద్రశేఖర్, కేవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఎన్ బాల పీరు ,జిల్లా ఉపాధ్యక్షులు గుంటి లక్ష్మణ్, బాలయ్య ,సిహెచ్ అశోక్, మధు, నర్సిహ్మ తదితరులు పాల్గొన్నారు.




# పార్క్ లో ఉన్న సమస్యలను పరిష్కరించి ప్రజలకు అందుబాటులోకి తేవాలి

## ఎమ్మెల్యే..మాధవరం కృష్ణారావు





**తెలంగాణవీణ – కూకట్ పల్లి...**

అధికారుల నిర్లక్ష్యం కారణంగా అభివృద్ధి పనుల్లో జ్యాప్యం చేస్తున్నారని, ప్రజాసమస్యలను అనుగుణంగా పనులు చేయడంలేదని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు.బాలాజీ నగర్ డివిజన్ కెపిహెచ్బి కాలనీ ధనలక్ష్మి సెంటర్, నేతాజీ పార్కు నందు అభివృద్ధి పనులు ఆగిపోయాయని పార్కులో పారిశుద్ధ్యం, ఎలక్ట్రిసిటీ, ఇంజనీరింగ్ పనులు పెండింగ్ లో ఉండడంవల్ల అభివృద్ధి పనులు ఆగిపోయాయని, స్థానికులు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు ఫిర్యాదు చేశారు. స్థానికుల ఫిర్యాదులకు మేరకు మాజీ కార్పొరేటర్ బాబురావుతో కలిసి నేతాజీ పార్కును పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ, గత కొన్ని నెలలుగా నేతాజీ పార్క్ నందు పనుల్లో అధికారులు జాప్యం చేయడం వల్లనే పనులు జరగడంలేదని ఎమ్మెల్యే అన్నారు. వాకింగ్ చేసుకునే వారికి అనుకూలంగా వాకింగ్ ట్రాక్ సరిగా లేదనీ , ఎలక్ట్రిసిటీ వల్ల పార్కులో సరైన లైటింగ్ లేకపోవడం, గత కొన్ని నెలలుగా పారిశుద్ధ్య కార్మికులు ఎక్కడి చెత్తను అక్కడే ఉంచి నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తున్నారని, ఈ విధంగా అధికారులు నిర్లక్ష్య వైఖరికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు, అధికారులందరూ సమన్వయం చేసుకొని 15 రోజులలో పార్క్ లో ఉన్న సమస్యలను పరిష్కరించి ప్రజలకు నేతాజీ పార్క్ అందుబాటులో ఉండే విధంగా అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బాబురావు , సతీష్ ఆరోరా , ప్రభాకర్ గౌడ్ , జిహెచ్ఎంసి అధికారులు, స్థానిక నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ సమస్యను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

## కార్పొరేటర్..నార్నె శ్రీనివాస రావు

**తెలంగాణవీణ – కూకట్ పల్లి....**

హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని నిజాంపేట్ రోడ్డు లో తలెత్తిన డ్రైనేజి సమస్యను, సివరేజ్ బోర్డ్ మరియు జిహెచ్ఎంసి అధికారులతో కలిసి, పరిశీలించిన కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు, ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ, నిజాంపేట్ రోడ్డు లో డ్రైనేజీ సమస్య ఉందని తెలిసిన వెంటనే, వెళ్ళి పరిశీలించడం జరిగిందని, డ్రైనేజి సమస్యను పరిష్కరించడానికి బకెట్ క్లినింగ్ చేపట్టాలని, మ్యాన్ హెూల్ నుండి ప్రతి మ్యాన్ హెూల్ వరకు బకెట్ క్లినింగ్ ద్వారా, మ్యాన్ హెూల్ లో పేరుకుపోయిన పూడికను తీయాలని, అదేవిధంగా





డ్రైనేజి నీరు ప్రవాహం సాఫీగా సాగేలా చూడాలని, ప్రతి మ్యాన్ హెూల్ వద్ద పూడిక తీత తీయాలని, మ్యాన్ హెూల్ లో పేరుకుపోయిన చెత్త చెదారం ను తీసి వేసి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడాలని, సివరేజ్ బోర్డు అధికారులకు కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు ఆదేశించారు. ఎక్కడైతే డ్రైనేజి సమస్యాత్మక ప్రాంతంగా నిత్యం పొంగే ప్రదేశాలలో, కాలనీ లలో ప్రథమ ప్రాధాన్యత గా పాత లైన్లు మార్చి కొత్త లైన్లను కలపాలని, బకెట్ క్లినింగ్ పెట్టి సమస్యను పరిష్కరించాలని, ఎక్కడ సమస్య ఉంటే అక్కడే పరిష్కారం చేయాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని ,సివరేజ్ బోర్డు అధికారులకు సూచించడం జరిగిందని కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పేర్కొన్నారు,ఈ కార్యక్రమంలో అధికారులు, డ్రైనేజీ సూపర్వైజర్ ఓం ప్రకాష్ , వర్క్ ఇన్స్పెక్టర్ మహదేవ్ నాయకులు నిరంజన్ గౌడ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# చిల్కానగర్ డివిజన్ లో రూ. 3 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న జనరల్ వైకుంఠ దామం పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ బన్నాల

**తెలంగాణ వీణ, ఉప్పల్....**

చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ సోమవారం డివిజన్ లో రూ.3 కోట్ల వ్యయం తో చేపడుతున్న వైకుంఠధామం పనులను జిహెచ్ఎంసి అధికారులు డి ఈ వెనల్ కుమార్ గౌడ్ ,ఏఈ వినీత రావు తో కలిసి పర్యవేక్షించడం జరిగింది.అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ వచ్చే వారంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టే వైకుంఠధామం శంకుస్థాపన కార్యక్రమం మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో చర్చించి శంకుస్థాపన కార్యక్రమాన్ని లాంచనంగా చేపడతామని తెలిపారు.చిల్కానగర్ జనరల్ స్మశాన వాటికలో రూ.3 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న వైకుంఠధామం పనులలో ఎటువంటి నాణ్యత లోపాలు లేకుండా ఉండే విధంగా, లేటెస్ట్ టెక్నాలజీతో అన్ని వసతులు ఉండే విధంగా- ఏర్పాటు చేస్తున్నామని తెలుపుతూ మరియు వైకుంఠధామం నిధులకు ప్రత్యేక చొరవ తీసుకొని నిదుర కేటాయింపు చేసే విషయంలో పెద్ద ఎత్తున సహకరించిన మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ గీతా ప్రవీణ్ ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి , కోకొండ జగన్, బాలకృష్ణ గౌడ్, మల్లికార్జున్ నగర్ అధ్యక్షులు అశోక్ చారి, బొల్లం లక్ష్మణ్, వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్ కాంట్రాక్టర్ చంద్రశేఖర్ మొదలగువారు పాల్గొన్నారు.





## గౌరవ డాక్టరేట్ అందుకున్న బుల్ బుల్ సితార ప్లేయర్ గురువయ్య ప్రముఖ యోగా శిక్షకులు వెంకటేశ్వర్లు.

**తెలంగాణ వీణ/తార్నాక:**

ప్రముఖ బుల్ బుల్ సితారా ప్లేయర్( 7 గంటలు ఏకధాటిగా ప్లేయింగ్) ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్సు హోల్డర్ సుంచు గురువయ్య కల్చరల్ ఆక్టివిటీస్, సోషల్ సర్వీసు విభాగంలో అమెరికా యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్ను అందుకున్నారు. ఈ మేరకు సోమవారం ఆబిడ్స్లోని సూర్యలోక్ కాంప్లెక్స్లో జరిగిన జాతీయ సెమినార్ లో అమెరికా టెక్సాస్కు చెందిన డేస్ప్రింగ్ థీయాలాజికల్ యూనివర్సిటీ (గాడ్ సన్ హోలీ స్పిరిట్ థియాలాజికల్ అకాడమీ) ఆర్ బిషప్ వరప్రసాద్, డాక్టర్ కె. మరియకుమార్ చేతుల మీదుగా ఈ గౌరవ డాక్టరేట్ సర్టిఫికేట్ను గురువయ్యకు అందజేశారు.. దీంతో పాటుగాప్రముఖ యోగా శిక్షకులు ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్సు హోల్డర్ ముషిని వెంకటేశ్వర్లు ( ప్రతి రోజు 108 సూర్య నమస్కారాలు) ఇదే యూనివర్సిటీ నుంచి సోషల్ సర్వీస్(యోగా) విభాగంలో గౌరవ డాక్టరేట్ను అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో గౌరవ డాక్టరేట్ను అందుకోవడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ డాక్టరేట్తో తమ బాధ్యత మరింత పెరిగిందన్నారు. తమ ప్రతిభా, కళలను మరింత ప్రాచుర్యంలోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తామన్నారు. తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్, పలువురు గౌరవ డాక్టరేట్లు అందుకున్నవారికి అభినందనలు. శుభాకంక్షలు తెలియజేశారు.






## కమిటీ హాల్ నిర్మాణ పనులను ప్రారంభించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

**తెలంగాణవీణ - కూకట్ పల్లి...**

అల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని, మహాత్మా గాంధీ నగర్ లో యాభై లక్షల రూపాయల నిధులతో, నూతనంగా నిర్మిస్తున్న కమిటీ హాల్ నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ , కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ గా మాట్లాడుతూ, కమిటీ హాల్ నిర్మాణం నాణ్యత ప్రమాణాలతో, వీలైనంత త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు. కాలనీలో చిన్న చిన్న ఫంక్షన్లు జరుపుకోవడానికి, సమావేశాలు నిర్వహించుకోవడానికి కమిటీ హాల్ కాలనీ ప్రజలకు ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాండుగౌడ్, ప్రదీప్ రెడ్డి, షౌకత్ అలీ మున్నా,, వెంకట్ యాదవ్, ఇంద్రసేన రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పోశెట్టిగౌడ్, పద్మయ్య, గణేష్, సతీష్, నాగరాజు, ప్రేమ్ చంద్, సతీష్ గౌడ్, రాజు, సుమిత, ఏఇ రాజీవ్, వర్క్ ఇస్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.





## వాటర్ ట్యాంకర్ బోల్తా పడి డ్రైవర్ మృతి..

**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:**

వాటర్ ట్యాంకర్ డివైడర్ ను ఢీకొని టాక్టర్ డ్రైవర్ మృతి చెందిన సంఘటన యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది..పోలిసులు తెలిపారు వివరాల ప్రకారం సోమవారం మధ్యహన సమయంలో వాటర్ ట్యాంకర్ తో భువనగిరి మండల టెంపుల్ సిటీలో నీళ్ళు పోయడానికి వస్తున్న సమయంలో డివైడర్ ను డీ కొనడంతో ట్రాక్టర్ బోల్తా పడింది దీంతో డ్రైవర్ గజ్జి నరసింహ (43) అక్కడిక్కడే ప్రాణాలు కోల్పోయాడు.వెంటనే సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు.మృతుడు భార్య ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు..





## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన కొరకై హెలిప్యాడ్ ప్రాంగణాన్ని పరిశీలించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**తెలంగాణ వీణ/యాదగిరి గుట్ట:**

ఈనెల 8వ తేదీన తన పుట్టినరోజు సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దర్శనం పర్యటన సందర్భంగా హెలిప్యాడ్ స్థలాన్ని సంబంధిత అధికారులతో కలిసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పరిశీలించారు..





# యాదాద్రి కొండ పైనా కార్తీక శోభా

### కార్తీక మాసం పురస్కరించుకొని

### మహిళా భక్తులకు తాంబూలం వాయనాలు....

**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:**

కార్తీక మాసం పురస్కరించుకొని భక్తులకు ఉచితంగా వాయన తాంబూలం కౌంటర్ ను ప్రారంబించిన ఆలయ చైర్మన్ ఈఓ..సామూహిక దీపోత్సవం లో భాగంగా ప్రతిరోజు సాయంత్రం 6 గంటల నుంచి అఖండ దీపారాధన వద్ద మహిళా భక్తులకు పసుపు, కుంకుమ, కనుగు, వక్క, ఖర్జూర పండ్లు, తమలపాకులు, గాజులు, లడ్డు ప్రసాదము, తాంబూలంను వాయనముగా ఇచ్చు కౌంటర్ ను దేవస్థానం కార్య నిర్వహణ అధికారి భాస్కరరావు, దేవస్థాన అనువంశిక ధర్మకర్త భాస్కర్ నారాయణ నరసింహమూర్తి ప్రారంభించినారు. అదేవిధంగా కార్తీక మాసం సందర్భంగా శివాలయం వద్ద దేవస్థానం తరపున కూడా దీపారాధన కార్యక్రమం మరియు శుక్ర శనివారం తో పాటుగా ప్రతి సోమవారం కూడా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడమైనది







# నాగోల్ ల్లో కియా షోరూం ప్రారంభం

### ....ఆటోమోటివ్ కియా కు శుభాకాంక్షలు తెలిపిన గోల్డ్ మెన్ గడ్డమీది సాయికిరణ్

**తెలంగాణ వీణ, హైదరాబాద్...**

ఆటోమేటివ్ కియా నుంచి నాగోల్ లో కియా షోరూంను సోమవారం ప్రారంభించారు. నాగోల్ కియా సీఈవో చెన్న కేశవ,జీఎం విజయ్ కుమార్, ఏజీఎం గారు అశ్వత్థారెడ్డి, అండ్ ఎస్.ఎమ్. రామచంద్రాచారి తదితరులు లకు యాజమాన్యం హృదయపూర్వకం శు భాకాంక్షలు తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గడ్డం మీది సాయికిరణ్ (గోల్డ్ మాన్ ) హాజరై జ్యోతి వెలిగించి షోరూమ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి గడ్డమీది సాయికిరణ్ ను ఆటోమోటివ్ కియా యాజమాన్యం శాలువాతో ఘనంగా సత్కరించారు. ఆటోమోటివ్ కియా కస్టమర్లందరూ మమ్మల్ని విశ్వసించి, మీ వాహనాలకు సేవలను అందించడానికి మరియు మా కస్టమర్లందరికీ అద్భుతమైన డ్రైవింగ్ ఆనందాన్ని అందించినందుకు ఈ క్యాంపు నవంబర్ 04 నుండి నవంబర్ 11 వరకు కొనసాగుతుందని, కస్టమర్ ఫారమ్లో వివిధ ప్రయోజనాలను పొందవచ్చన్నారు. ఈ సందర్భంగా అన్ని వాహనాలకు తగ్గింపులు, ఉచిత సాధారణ తనిఖీ మరియు ఉచిత టాప్ వాష్ వంటి సేవలను అందుబాటులో తీసుకువచ్చామని నాగోల్ కియా షోరూం యాజమాన్యం పేర్కొంది.








# కార్తీక మొదటి సోమవారం సందర్భంగా శివయ్యకు ప్రత్యేక పూజలు....




**తెలంగాణ వీణ/యాదగిరి గుట్ట:**

యాదగిరి గుట్ట కొండ పైన శ్రీ పర్వత వర్ధిని రామలింగేశ్వర స్వామి ఆలయం లో స్వామీ వారికి అభిషేకం నిర్వహించారు అనంతరం స్పటిక శివ లింగానికి అభిషేకం బిల్వ పత్రాలతో పూజలు అర్చనలు చేశారు




# బ్లైండ్ చాలెంజర్స్ క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన డిజిపి

**తెలంగాణ వీణ, హైదరాబాద్ నవంబర్ 4...**

ఇన్ క్రెడిబుల్ ఇండియా ప్రాజెక్ట్స్ సంస్థ సౌజన్యంతో డెవలప్మెంట్ అసోసియేషన్ ఆఫ్ బ్లైండ్ తెలంగాణ, తెలంగాణ జిల్లాల క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇన్ క్రెడిబుల్ ఇండియా ప్రాజెక్ట్స్ బ్లైండ్ చాలెంజర్స్ క్రికెట్ టోర్నమెంట్ 2024 కార్యక్రమం ప్రారంభోత్సవానికి తెలంగాణ డీజీపీ జితేందర్ ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.మొదటగా వేదిక పై ఆసీనులై మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి హాజరై అంధుల క్రికెట్ టోర్నమెంట్ కు రావడం సంతోషం గా ఉందని ప్రభుత్వం పోలీసు డిపార్ట్మెంట్ తరపున అన్ని రకాల ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. క్రికెట్ క్రీడాకారులను పరిచయం చేసుకుని టాస్ ఎగరేసి మ్యాచ్ ప్రారంభించి కాసేపు క్రికెట్ ఆడి బ్యాటింగ్ చేసారు.ఈ కార్యక్రమంలో సీనియర్ క్రికెట్ క్రీడాకారులు, తెలంగాణ డిస్ట్రిక్ట్స్ క్రికెట్ అసోసియేషన్ టీడీసీఏ ఫౌండర్ ప్రెసిడెంట్, మాజీ తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ అల్లీపురం వేంకటేశ్వర



రెడ్డి, ఇన్ క్రెడిబుల్ ఇండియా ప్రాజెక్ట్స్ సీ.ఓ.ఓ అండ్ యం.డి ప్రవీణ్ కుమార్ నెడుంగడి, ఇన్ క్రెడిబుల్ ఇండియా ప్రాజెక్ట్స్ సంస్థ డైరెక్టర్ సరిడేన రాహుల్ రావు, రాష్ట్ర ప్రభుత్వం అందత్వ శాఖ, డిసెబిలిటీస్, సీనియర్ సిటిజన్ తెలంగాణ ప్రభుత్వ డిపార్టుమెంటు డైరక్టర్ అండ్ కమిషనర్ బి.శైలజ, డి ఏ బి డెవలప్మెంట్ అసోసియేషన్ ఆఫ్ ద బ్లైండ్, తెలంగాణ ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, సీనియర్ క్రికెట్ క్రీడాకారులు సురేందర్ రెడ్డి, హెలెన్ కెల్లర్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ రీహబిలిటేషన్ డిసేబుల్డ్ చిల్డ్రన్ ఛైర్మన్ ఉమర్ ఖాన్, ఖమ్మం టీడీఎస్ఎ సభ్యులు మతీన్, సాట్స్ క్రికెట్ కోచ్ రాజ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.కాగా టోర్నమెంట్ నవంబర్ 4వ తేదీ నుండి 7 వ తేదీ వరకు 4 రోజుల పాటు జరిగే ఈ టోర్నమెంట్ లో 6 పురుషుల క్రికెట్ టీమ్స్, 2 మహిళల క్రికెట్ టీమ్స్ పాల్గొంటున్నాయనీ నిర్వాహకులు తెలిపారు. మెన్స్ టీమ్స్ నేమ్స్ డెక్కన్స్ స్మాషర్స్, గేమ్ చేంజర్స్, అల్టిమేట్ ఫైటర్స్, హైదరబాద్ హీరోస్, ద వారియర్స్, తెలంగాణ బులెట్స్ పేర్లతో టీములు ఉన్నాయని వివరించారు.

# బాణాసంచా నిషేధాన్ని ఎందుకు అమలు చేయలేదు

**న్యూఢిల్లీ, నవంబర్ 4 (తెలంగాణవీణ) :**

ఢిల్లీలో వాయు కాలుష్యం పెరగడంపై ఢిల్లీ సర్కారుపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. పత్రికల్లో వస్తున్న వార్తలను చూస్తే.. ఢిల్లీలో బాణాసంచా నిషేధం అమలు కాలేదని అనిపిస్తోందని పేర్కొంది. ఇందుకు సంబంధించి సమాధానం చెప్పాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. బాణాసంచా నిషేధంపై ఢిల్లీ ప్రభుత్వం కీలక చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. దీపావళి నుంచి ఢిల్లీ నగరంలో కాలుష్యం విపరీతంగా పెరిగింది. దాంతో జనం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. శ్వాసకోశ సమస్యలు, కళ్లు ఎర్రబారడం, చికాకు తదితర సమస్యలతో బాధపడుతున్నారు. ప్రస్తుతం నగరంలోని చాలా ప్రాంతంలో గాలి నాణ్యత సూచి 400 మార్క్ని దాటింది. పెరుగుతున్న కాలుష్యాన్ని దృష్టిలో పెట్టుకొని డిసెంబర్ 2, 2016న ఎంసీ మెహతా వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పును ఇచ్చింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఢిల్లీలో గ్రాప్ పాలసీని అమలులోకి తీసుకువచ్చారు. చలికాలంలో వాతావరణ కాలుష్యాన్ని తగ్గించేందుకు ఇందులో పలు నిబంధనలు ఉన్నాయి. ఇందులో బాణాసంచాపై నిషేధం సైతం ఉన్నది. వాయు కాలుష్యంపై ఢిల్లీ ప్రభుత్వంపై సుప్రీంకోర్టు సోమవారం తీవ్ర వ్యాఖ్యలు చేసింది. బాణాసంచా నిషేధాన్ని ఎందుకు అమలు చేయడం లేదని సుప్రీంకోర్టు ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. నిషేధం ఉంటే పటాకులు ఎలా పేల్చారు? వీలైనంత త్వరగా సమాధానం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోర్టు ఆదేశించింది. దేశ రాజధాని ఢిల్లీలో వాయుకాలుష్యం పెరిగిపోవడంతో మార్నింగ్ వాక్ చేయడం మానేస్తున్నట్లు




సీజేఐ చంద్రచూడ్ గురువారం వ్యాఖ్యానించారు. శ్వాసకోశ వ్యాధులను నివారించడానికి ఇంట్లోనే ఉండటమే మంచిదని, ఉదయాన్నే బయటకు వెళ్లకుండా ఉండాలని డాక్టర్ సలహా ఇచ్చారన్న ఆయన.. వాయుకాలుష్యం పెరుగుతుండడంపై ఆందోళన వ్యక్తం చేశారు.

# యాదాద్రి కొండ పై సంస్కృతిక కార్యక్రమాలు.

**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:**

శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయ ఆవరణలో సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.మంథాన్ రాగాలయ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ ఎం మాధవి శర్మ ఓల్డ్ అల్వాల్ హైదరాబాద్ వారిచే భరతనాట్య ప్రదర్శన నిర్వహించారు..అధ్భుతమైన నాట్య ప్రదర్శన భక్తులు తిలకించి ఆనందించారు.





# కెనడాలో పరిస్థితులపై కేంద్రం ఆందోళన

## హిందూ దేవాలయంపై దాడి దారుణం- తీవ్రంగా ఖండించిన విదేశాంగ శాఖ

**న్యూఢిల్లీ,నవంబర్4(తెలంగాణవీణ):**

కెనడాలో ఖలిస్థానీల దాడిపట్ల కేంద్రం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. అక్కడి హిందువులు లక్ష్యంగా దాడులు జరగడం దారుణమని పేర్కొంది. కెనడాలో మరోసారి రెచ్చిపోయిన ఖలిస్థానీలు.. అక్కడి బ్రాంప్టన్లోని హిందూ ఆలయాన్ని లక్ష్యంగా చేసుకొని భక్తులపై దాడులు చేశారు. దీనిపై భారత ప్రభుత్వం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మాట్లాడారు. ఉగ్రవాదులు, వేర్పాటువాదుల హింసాత్మక చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాయమని, ఈ తరహా దాడుల నుంచి అన్ని ప్రార్థనాస్థలాలను సంరక్షించాలని మేం కెనడా ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు చెప్పారు. హింసకు కారకులైన వారిని శిక్షిస్తారని మేం ఆశిస్తున్నాం. కెనడాలో మా దేశీయుల భద్రత గురించి భారత ప్రభుత్వం తీవ్ర ఆందోళన చెందుతోంది. భారతీయులకు కాన్సులర్ సేవలు అందించే దౌత్యవేత్తలు ఈ తరహా బెదిరింపులకు తలొగ్గరని జైస్వాల్ అన్నారు.బ్రాంప్టన్లోని ఆలయ కాంప్లెక్స్లో కొందరు ఖలిస్థానీలు భక్తులపై దాడులు చేస్తున్న వీడియో వైరల్గా మారింది. ఈనేపథ్యంలో ఆలయం వద్ద భారీగా భద్రతా దళాలను మోహరించారు. దీనిని ఆ దేశ ప్రధాని జస్టిన్ ట్రూడో తీవ్రంగా పరిగణించారు. అక్కడి ప్రజలు అన్ని మతాలను పాటించే హక్కును కాపాడతామని పేర్కొన్నారు. మరోవైపు కెనడా ఎంపీ చంద్ర ఆర్య స్పందిస్తూ కెనడాలో ఎంత తీవ్రస్థాయిలో హింసాత్మక తీవ్రవాదం పెరిగిపోయిందో ఈ ఘటన చెబుతోందన్నారు. కెనడా హిందువులు ముందుకొచ్చి తమ హక్కులను కాపాడుకోవాలన్నారు. బ్రాంప్టన్లోని హిందూ ఆలయం వెలుపల నిర్వహిస్తోన్న కాన్సులర్ క్యాంప్పై ఖలిస్థానీ మద్దతుదారులు దాడి చేయడం తీవ్ర నిరాశపరిచిందని ఒట్టావాలోని ఇండియన్ హై కమిషన్ వ్యాఖ్యానించింది. గత కొన్ని నెలలుగా కెనడాలోని ఆలయాలపై వరుసగా దాడులు జరుగుతున్న విషయం తెలిసిందే. అక్కడి ఆలయ గోడలపై భారత వ్యతిరేక నినాదాలను రాసిన ఘటనలు చోటుచేసుకున్నాయి.






# అమెరికా ఎన్నికలు...ఫెడ్ వడ్డీరేట్లు

## దేశీయ మార్కెట్లో భారీ కుదుపు- ఆరులక్షల కోట్లు ఆవిరి

**ముంబయి,నవంబర్4(తెలంగాణవీణ):**

దేశీయ మార్కెట్లు మరోమారు బేర్‌మన్నాయి. భారీగా నష్టాలను మూటగట్టుకున్నాయి. అమెరికా ఎన్నికల ప్రభావంతో దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మరోసారి భారీ నష్టాల్లో ముగిశాయి. బ్యాంకింగ్, ఫైనాన్షియల్, ఐటీ స్టాక్స్‌లో అమ్మకాల ఒత్తిడి సూచీలను పడేశాయి. సెన్సెక్స్, నిఫ్టీ ఒక్కో శాతం మేర నష్టపోయాయి. అమెరికా ఎన్నికలు, వడ్డీ రేట్లపై త్వరలో ఫెడ్ తన నిర్ణయాలను ప్రకటించనుండడంతో మదుపర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. అమెరికా అధ్యక్ష ఎన్నికలు నవంబర్ 5న జరగనుండటంతో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా మార్కెట్లపై ఇది ప్రభావం చూపించే అంశంగా నిలిచింది. ఫెడ్ వడ్డీ రేట్ల నిర్ణయాలు ఈ నెల 7న వెలువడనుండడంతో ఇన్వెస్టర్లు ఆచితూచి వ్యవహరించారు. ఇంట్రాడేలో సెన్సెక్స్ దాదాపు 1500 పాయింట్ల మేర నష్టపోగా.. ఆ తర్వాత కాస్త కోలుకుంది. నిఫ్టీ 24 వేల మార్కును కోల్పోయింది. మదుపర్ల సంపదగా భావించే బీఎస్‌ఈ నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.6 లక్షల కోట్లు క్షీణించి రూ.448 లక్షల కోట్ల నుంచి రూ.442 లక్షల కోట్లకు చేరడం గమనార్హం. సెన్సెక్స్ ఉదయం 79,713.14 స్వల్ప నష్టాల్లో ప్రారంభమైంది. క్రమంగా భారీ నష్టాల్లోకి జారుకుంది. ఆద్యంతం నష్టాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 78,232.60 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 941.88 పాయింట్ల నష్టంతో 78,782.24 వద్ద ముగిసింది. నిఫ్టీ 309 పాయింట్ల నష్టంతో 23,995.35 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ జీవనకాల కనిష్ఠమైన 84.11 స్థాయికి చేరింది. సెన్సెక్స్ 30 సూచీలో మహీంద్రా అండ్ మహీంద్రా, టెక్ మహీంద్రా, ఎస్‌బీఐ, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఇన్ఫోసిస్, ఇండస్ ఇండ్ బ్యాంక్ షేర్లు మినహా అన్ని షేర్లూ నష్టాల్లో ముగిశాయి. అదానీ పోర్ట్స్, రిలయన్స్, సన్‌ఫార్మా, ఎన్టీపీసీ, బజాజ్ ఫిన్‌సర్వ్ ప్రధానంగా నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ 75 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 2753 డాలర్ల వద్ద కొనసాగుతోంది. ఇజ్రాయెల్‌-ఇరాన్‌ల మధ్య ఘర్షణలు పెరుగుతుండటంతో పీపా చమురు ధర సోమవారం రెండు శాతం వరకు పెరిగి 75 డాలర్లకు చేరింది. ఒపెక్? దేశాలు ఉత్పత్తి పెంచే విషయమై పెదవి విరుస్తున్నాయి. మన రూపాయి విలువ భారీగా పతనమైన జీవనకాల కనిష్ఠానికి రూ.84.11 చేరింది. దీంతో భారత విదేశీ కరెన్సీ నిల్వలపై దీని ప్రభావం పడనుంది. చమురు ధరల పెరుగుదల, రూపాయి పతనం వెరసి ఆర్‌బీఐ వద్ద ఉన్న డాలర్ల నిల్వలను తగ్గించే అవకాశం ఉంది. రెండో త్రైమాసిక ఫలితాలు ఆశించిన స్థాయిలో లేకపోవడం కూడా మార్కెట్ సూచీల పతనానికి కారణంగా నిలిచింది. విదేశీ పోర్టుఫోలియో మదుపరులు భారీగా పెట్టుబడులను ఉపసంహరిస్తుండటం సూచీలు పడిపోవడానికి మరో కారణంగా నిలిచింది. ఒక్క అక్టోబర్ నెలలోనే వీరు రూ.1,13,858 కోట్లను ఉపసంహరించుకొన్నారు.

# 8న యాదాద్రిలో సిఎం రేవంత్ పూజలు

### అదేరోజు మూసీ పరివాహకంలో పాదయాత్ర

**హైదరాబాద్,నవంబర్4(తెలంగాణవీణ):**

ఈ నెల 8న తన పుట్టినరోజు సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి యాదాద్రి క్షేత్రంలో పూజలు చేయనున్నారు. అదే రోజు మూసీ పరివాహక ప్రాంతాల్లో పాదయాత్ర చేసే అవకాశం ఉంది. భువనగిరి నుంచి వలిగొండ వైపు పాదయాత్ర చేయనున్నారని సమాచారం. భువనగిరి, ఆలేరు నియోజకవర్గాల పైపులైన్లకు సీఎం శంకుస్థాపన చేయనున్నారు. మూసీ కోసం పాదయాత్రచేస్తానన్న సిఎం రేవంత్ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతున్నట్లు సమాచారం. ఇందులో భాగంగానే భువనగిరి, ఆలేరు నియోజకవర్గాల పైపులైన్లకు ఆయన శంకుస్థాపన చేయనున్నారు. మూసీ పరివాహక ప్రాంతాల్లోని రైతులు, ప్రజలను కలిసి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకోనున్నారు. సీఎం పర్యటన క్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య హెలిప్యాడ్, ఆలయ పరిసరాలను పరిశీలించారు. అనంతరం అధికారులకు పలు సూచనలు చేశారు. పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని నిర్దేశించారు. అటు, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో ఉమ్మడి నల్గొండ జిల్లా కాంగ్రెస్ నేతలు సమావేశమయ్యారు. ఆయనతో ఎంపీలు, ఎమ్మెల్యేలు, పార్టీ నేతలు చర్చించారు.



# కోడెల శివప్రసాద్ గౌరవానికి భంగం వాటిల్లదు

## గౌరవప్రదంగా కోడెల విగ్రహ ఏర్పాటు- పల్నాడు జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి గొట్టిపాటి

**నరసరావుపేట,నవంబర్4(తెలంగాణవీణ):**

తెలుగుదేశం పార్టీలో ఏపీ అసెంబ్లీ మాజీ స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావుకి ఎప్పుడూ సముచిత స్థానం ఉంటుందని పల్నాడు జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. ఆయన విగ్రహాన్ని గౌరవప్రదంగా ఏర్పాటు చేస్తామని అన్నారు. తెలుగుదేశం పార్టీతో దశాబ్దాలుగా అనుబంధం ఉన్న ఆయనకు గౌరవ మర్యాదల్లో ఎక్కడా భంగం వాటిల్లదని ఆయన పేర్కొన్నారు. అయితే కోడెల విగ్రహాన్ని దొంగచాటుగా అర్ధరాత్రుళ్లు పెట్టాల్సిన అవసరం లేదని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. కోడెల విగ్రహాన్ని అన్ని అనుమతులతో త్వరలోనే గౌరవప్రదంగా ప్రతిష్టిద్దామన్నారు. కానీ కొన్ని శక్తులు సమస్యలు సృష్టించేందుకు యత్నం చేస్తే మాత్రం సహించేది లేదని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ హెచ్చరించారు. నరసరావుపేటలోని ప్రభుత్వాసుపత్రిలో కోడెల శివప్రసాదరావు విగ్రహాన్ని ఇటీవల ఆయను అభిమానులు ఏర్పాటు చేశారు. అయితే అనుమతి లేదంటూ మున్సిపల్ ఉన్నతాధికారులు ఆ విగ్రహాన్ని తొలగించారు. ఈ వ్యవహారంపై కోడెల శివప్రసాదరావు కుమారుడు కోడల శివరామ్ ఇప్పటికే స్పందించారు. తెలుగుదేశం పార్టీ స్థాపించిన నాటి నుంచి ఆయన తుది శ్వాస విడిచే వరకు పార్టీలో నిబద్ధతతో పని చేశారని కోడెల శివరామ్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. కోడెల విగ్రహం తొలగింపు సందర్భంగా ఆయన అభిమానులు ఇప్పటికే నిరసన చేపట్టిన సంగతి తెలిసిందే. దీంతో పల్నాడు జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పైవిధంగా స్పందించారు. కోడెల వర్ధంత్రి సందర్భంగా ఆయన విగ్రహాన్ని లింగంగుంట్ల ప్రభుత్వాసుపత్రి ఆవరణలో ఆయన అభిమానులు ఏర్పాటు చేసిన విషయం విదితమే. మరోవైపు ఈ వ్యవహారంపై ఏపీ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సైతం స్పందించారు. కోడెల శివప్రసాదరావు విగ్రహం తొలగించడంపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. నరాసరావుపేటలో ప్రభుత్వాసుపత్రి ఏర్పాటు కోసం గతంలో కోడెల శివప్రసాదరావు చేపట్టిన చర్యలను ఈ సందర్భంగా ఆయన వివరించారు. ఆయన ఎక్కడ.. ఏ పదవిలో ఉన్నా ఆ పదవికే వన్నె తెచ్చిన ఘనత కోడెల శివప్రసాదరావుదని అన్నారు. ఆయన గౌరవానికి భంగం వాటిల్లదని అన్నారు.

# సాఫీగా ధాన్యం కొనుగోళ్లు

## అధికారులను ఆదేశించిన సిఎం రేవంత్

**హైదరాబాద్,నవంబర్4(తెలంగాణవీణ):**



రాష్ట్ర వ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ సాఫీగా జరిగేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పథకాలు, ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలను సమర్ధంగా అమలు చేసేందుకు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఉమ్మడి జిల్లాకో ఐఏఎస్ను ప్రత్యేక అధికారిగా నియమించింది. రైతులకు ఇబ్బంది తలెత్తకుండా అన్ని జిల్లాల్లో కొనుగోళ్లు చేపట్టాలని, ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. కొనుగోళ్లు జరుగుతున్న తీరును పరిశీలించి, ఏమైనా సమస్యలుంటే అక్కడికక్కడే పరిష్కరించాలని సూచించారు. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ప్రత్యేక అధికారులకు బాధ్యతలు అప్పగించారు. ఆదిలాబాద్, నిర్మల్, కుమ్రంభీం అసిఫాబాద్, మంచిర్యాల జిల్లాలకు కృష్ణ ఆదిత్యకు బాధ్యతలు అప్పగించారు. కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా జిల్లాలకు ఆర్వీ కర్ణన్, నల్గొండ, యాదాద్రి భువనగిరి, సూర్యాపేటకు అనితా రామచంద్రన్, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలకు డా. ఏ.శరత్, రంగారెడ్డి, వికారాబాద్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలకు డి.దివ్య, మహబూబ్‌నగర్, నారాయణపేట, వనపర్తి, జోగులాంబ గద్వాల్ మరియు నాగర్‌కర్నూల్ జిల్లాలకు రవి, వరంగల్, హనుమకొండ, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్ జిల్లాలకు టి.వినయ కృష్ణ రెడ్డి, మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాలకు హరిచందన దాసరి, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు కె.సురేంద్ర మోహన్ నియమితులయ్యారు.

# తెలంగాణలో బిసి కమిషన్ ఏర్పాటు

## - మాజీ ఐఎఎస్ ఛైర్మన్‌గా ఉత్తర్వులు

## - నెలరోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశం

**హైదరాబాద్,నవంబర్4(తెలంగాణవీణ):**

స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల ఖరారుకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేసింది. రిటైర్డ్ ఐఏఎస్ బూసాని వెంకటేశ్వర రావును ప్రభుత్వం ప్రత్యేక కమిషన్‌కు ఛైర్మన్‌గా నియమించింది. సెక్రటరీగా ఐఎఫ్ఎస్ అధికారి బి.సైదులును నియమించింది. హైకోర్టు ఆదేశాలతో ప్రభుత్వం ఈ కమిషన్ ను ఏర్పాటు చేసింది. రిజర్వేషన్లపై అధ్యయనం చేసి నెల రోజుల లోపు నివేదిక ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించింది. హైకోర్టు ఇచ్చిన తీర్పును పరిగణనలోకి తీసుకొని ముందుకు వెళ్లాలని ఇప్పటికే సీఎం రేవంత్ స్పష్టం చేశారు. ఇదే అంశంపై ఆదివారం మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహ, పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్, ఉన్నతాధికారులతో జూబ్లీహిల్స్లో÷-ని తన నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి సమాలోచనలు జరిపారు. కులగణన, స్థానిక సంస్థల రిజర్వేషన్ల విషయంలో ఇటీవల హైకోర్టు లేవనెత్తిన అంశాలను సమీక్షించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 340, సుప్రీంకోర్టు తీర్పుల ప్రకారం రాజకీయాల్లో బీసీ రిజర్వేషన్ల కల్పన కోసం బీసీల జనాభా లెక్కలు తీసేందుకు ప్రత్యేక కమిషన్ ఉండాలని హైకోర్టు స్పష్టం చేసింది. రాష్ట్రంలో ఈ నెల 6 నుంచి సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, కుల సర్వే ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో బీసీ రిజర్వేషన్లకు సంబంధించి భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండేందుకు, న్యాయపరమైన చిక్కులు తలెత్తకుండా ఉండేందుకు కోర్టు తీర్పులను తప్పకుండా అనుసరించాలని సీఎం రేవంత్‌రెడ్డి అభిప్రాయపడ్డారు.హైదరాబాద్: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల ఖరారు కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఈ కమిషన్‌కు విశ్రాంత ఐఏఎస్ అధికారి బూసాని వెంకటేశ్వరరావు ఛైర్మన్‌గా వ్యవహరించనున్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నెల రోజుల్లోగా దీనిపై నివేదిక అందించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. హైకోర్టు ఆదేశాల మేరకే కమిషన్ ఏర్పాటు చేస్తున్నట్లు ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.







తెలంగాణ వీణ
నిజం నిర్భయంగా తేల్చుదాం..

# క్రీడలు

## ఐపీఎల్ మెగా వేలం-2025 కోసం ఉత్కంఠ

### రియాద్ వేదికగా వేలం కొనసాగే ఛాన్స్

ముంబై,నవంబర్4(తెలంగాణవీణ):

ఐపీఎల్ మెగా వేలం-2025 కోసం క్రికెట్ అభిమానులు ఎంతో ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. వేలంలో ఏ క్రికెటర్ ఎంత ధర పలకబోతున్నాడు? ఏయే జట్లు ఎవరెవరిని దక్కించుకోనున్నాయి?. కొత్తగా రికార్డులు ఏమైనా బద్దలవుతాయా? అనే ఆసక్తికర చర్చలు అభిమానుల్లో మొదలయ్యాయి. దీనికి తోడు ఇటీవల ఫ్రాంచైజీలన్నీ రిటెన్షన్ ఆటగాళ్ల జాబితాను ప్రకటించడంతో వేలంలో అందుబాటులో ఉండబోయే ఆటగాళ్లు ఎవరనే స్పష్టత వచ్చింది. దీంతో వేలంపై ఆసక్తి మరింత పెరిగింది.ఈ ఏడాది ఐపీఎల్ మెగా వేలం సౌదీ అరేబియా రాజధాని రియాద్‌లో నిర్వహించే అవకాశం ఉందని సమాచారం. నవంబర్ 24, 25 తేదీలలో వేలం ఉండొచ్చని అంటున్నారు. ఈసారి వేలంలో స్టార్ బ్యాటర్లు రిషబ్ పంత్, కేఎల్ రాహుల్, శ్రేయాస్ అయ్యర్ హాట్ కేకుల్లా అమ్ముడుపోతారనే అంచనాలు నెలకొన్నాయి. వీరితో పాటు ఫాఫ్ డు ప్లెసిస్, డేవిడ్ మిల్లర్, అర్ష్‌దీప్ సింగ్, సామ్ కర్రాన్, సికందర్ రజా, కగిసో రబడ, జాస్ బట్లర్, హ్యారీ బ్రూక్, మహ్మద్ సిరాజ్ వంటి ఆటగాళ్లపై కూడా జట్లు కన్నేసి ఉంచే అవకాశం ఉంది. ముఖ్యంగా రిషబ్ పంత్‌పై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. రికార్డు ధర పలకవచ్చనే విశ్లేషణలు ఊపందుకున్నాయి. కాగా ఫ్రాంచైజీలు అన్నీ అక్టోబర్ 31న తమ రిటెన్షన్ ఆటగాళ్ల జాబితాలను ప్రకటించిన విషయం తెలిసిందే. కాగా జట్లు రిటెయిన్ చేసుకున్న ఆటగాళ్లలో సన్‌రైజర్స్ హైదరాబాద్ స్టార్ బ్యాట్స్‌మెన్ హెన్రిచ్ క్లాసెన్‌కు యాజమాన్యం ఏకంగా రూ.23 కోట్లు కట్టబెట్టి రిటెయిన్ చేసుకుంది. ఇక విరాట్ కోహ్లీని రూ.21 కోట్లతో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు నిలుపుదల చేసుకుంది. మొత్తం పది జట్లు కలిపి 46 మంది ఆటగాళ్లను రిటెయిన్ చేసుకున్నాయి. అందులో 36 మంది ఇండియన్ క్రికెటర్లు, కాగా 10 మంది విదేశీ ఆటగాళ్లు ఉన్నారు. ఈ ఆటగాళ్ల కోసం జట్లు అన్నీ ఉమ్మడిగా రూ.558.5 కోట్లు వెచ్చించినట్టు అయింది. ఇకపోతే నవంబర్ 22 నుంచి భారత్ – ఆస్ట్రేలియా జట్ల మధ్య తొలి టెస్టు ప్రారంభం కానుంది. ఈ టెస్టు మధ్యలోనే ఐపీఎల్ వేలం నిర్వహిస్తారని తెలుస్తోంది. ఈసారి ఐపీఎల్ మెగా వేలంపై ఆసక్తి పెరిగిపోవడానికి కారణం భారత స్టార్లు ఉండటమే. దూకుడు మీదున్న రిషభ్‌ను ఎవరు సొంతం చేసుకుంటారనే దానిపైనే అభిమానుల దృష్టి ఉంది. వేలంలో భారీ మొత్తం అతడే సొంతం చేసుకుంటాడనే అంచనాలు ఉన్నాయి. కనీసం రూ. 25 కోట్లు దక్కించుకుంటాడని భావిస్తున్నారు. పాక్ మాజీ క్రికెటర్ బసిత్ అలీ ఓ అడుగు ముందుకేసి రూ. 50 కోట్లు అతడికే ఇవ్వాలని చెప్పడం గమనార్హం. కేఎల్ రాహుల్ కూడా రూ. 20 నుంచి రూ. 25 కోట్లు సొంతం చేసుకుంటాడని భారత మాజీ ఆటగాడు ఆకాశ్ చోప్రా వ్యాఖ్యానించాడు.




# టెస్టుల్లో విఫలంపై రోహిత్‌పై విమర్శలు



## దూకుడుగా ఆడడంతోనే సమస్యలన్న దినేశ్

సొంతగడ్డపై తొలిసారిగా టెస్టు సిరీస్‌ను 0–3 తేడాతో అవమానకర రీతిలో ఓడటంతో టీమ్ఇండియాపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా వేళ్లన్నీ సారథి రోహిత్ శర్మ వైపే చూపిస్తున్నాయి. ఈ సిరీస్‌లో పేలవమైన ప్రదర్శనతో రోహిత్ తీవ్రంగా నిరాశపరిచాడు. గత కొంతకాలంగా టెస్టుల్లో ఫామ్ లేక ఇబ్బంది పడుతున్నాడు. ఈ నేపథ్యంలో రోహిత్ ఎక్కడ తప్పులు చేస్తున్నాడో అతడి సహచరుడు దినేశ్ కార్తిక్ వివరిస్తూ.. పలు సలహాలూ ఇచ్చాడు. రోహిత్ టెస్టుల్లో గత 10 ఇన్నింగ్స్‌ల్లో చేసిన పరుగులు 133 మాత్రమే. దూకుడుగా ఆడేందుకు వెళ్లి వికెట్ సమర్పించుకుంటున్నాడు. న్యూజిలాండ్‌తో జరిగిన ఆఖరి టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో పెద్ద షాట్ ఆడేందుకు ప్రయత్నించి పెవిలియన్ చేరాడు. దీనిపై డీకే స్పందిస్తూ.. ఇలాంటి అప్రోచ్ వైట్ బాల్ క్రికెట్‌లో ఆరంభంలో అతడికి గొప్ప ఫలితాలిచ్చిందేమో కానీ.. టెస్టుల్లో తన వైఖరిని మార్చుకోవాల్సిన అవసరం ఉందని సూచించాడు. టెస్టుల్లో పెద్ద షాట్లు ఆడకుండా ఉండాలని కార్తిక్ పేర్కొన్నాడు. టెస్టుల్లో ఇబ్బందుల్లో ఉన్నప్పుడు దూకుడుగా ఆడాలని రోహిత్ భావిస్తున్నాడని నేను అనుకుంటున్నా. వైట్ బాల్ క్రికెట్‌లో ఆడిన అప్రోచ్ టెస్టు క్రికెట్‌కు పనిచేయదు. కొద్దిగా ఒత్తిడికి గురికాగానే ప్రమాదకరమైన అటాకింగ్ షాట్‌కు ప్రయత్నిస్తున్నాడని దినేశ్ అన్నాడు.ఇక రోహిత్ తన టెక్నిక్‌ను నమ్ముకోవాలని.. భారీ షాట్లకు వెళ్లకుండా మరింత బ్యాలెన్స్‌డ్ అప్రోచ్‌తో ఆడాలని సూచించాడు. రోహిత్ శర్మ ఓపెనర్‌గా తన బాధ్యతలను స్వీకరించినప్పుడు గతంలో ఏం చేశాడో ఇప్పుడు అలా చేయడం లేదు. అప్పుడు అతడు తన టెక్నిక్‌ను విశ్వసించేవాడని తెలిపాడు. ఇక స్వదేశంలో జరిగిన గత రెండు టెస్టు సిరీస్‌ల్లో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ పేలవ ప్రదర్శనలపై మాజీ క్రికెటర్, వ్యాఖ్యాత ఆకాశ్ చోప్రా మండిపడ్డారు. వారి కెరీర్ ముగింపునకు ఇదే నాంది అని పేర్కొన్నాడు.

# ఆస్ట్రేలియా బౌలర్లను ఆడుకోలేరు

## మాజీక్రికెటర్ డేవిడ్ వార్నర్ హెచ్చరిక

స్వదేశంలో టీమిండియా మూడు టెస్టుల సిరీస్‌ను కోల్పోయి ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లనుంది. బోర్డర్ – గావస్కర్ ట్రోఫీ సందర్భంగా ఆసీస్‌తో ఐదు టెస్టులు ఆడనుంది. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు చేరుకొనేందుకు ఇరు జట్లకూ ఈ సిరీస్ అత్యంత కీలకం. పాయింట్ల పట్టికలో తొలి రెండు స్థానాల్లో ఆసీస్, భారత్ ఉన్నాయి. గత రెండుసార్లు ఆస్ట్రేలియాను టీమ్ఇండియా ఓడించిన సంగతి తెలిసిందే. హ్యాట్రిక్ కొట్టేందుకు వస్తోన్న భారత్‌కు అడ్డుకట్ట వేస్తామని ఇప్పటికే ఆసీస్ కెప్టెన్ పాట్ కమిన్స్ వ్యాఖ్యానించాడు. తాజాగా ఆసీస్ మాజీ ఆటగాడు డేవిడ్ వార్నర్ కీలక వ్యాఖ్యలు చేశాడు. పెద్దగా ఫామ్‌లో లేని భారత బ్యాటర్లను ఆస్ట్రేలియా బౌలింగ్ తీవ్రంగా ఇబ్బందిపెట్టడం ఖాయమని పేర్కొన్నాడు. ఒకవేళ తాను కూడా టీమ్ఇండియా బ్యాటింగ్ ఆర్డర్‌లో ఉండి ఉంటే తప్పకుండా కంగారుపడేవాడినని వ్యాఖ్యానించాడు. తొలి టెస్టులో భారత్‌ను 46 పరుగులకే ఆలౌట్ చేసిన కివీస్‌ను వార్నర్ ప్రశంసించాడు. అద్భుతమైన బౌలింగ్‌తోపాటు కీలక క్యాచ్‌లను అందుకొన్నారని కొనియాడాడు. ఒకవేళ నేను కూడా భారత్ బ్యాటింగ్ ఆర్డర్‌లో ఉండుంటే.. ఆసీస్ బౌలింగ్ దళాన్ని చూసి కంగారుపడేవాడినే. భారత్‌పై ఆధిపత్యం ప్రదర్శించాలంటే మా టాప్ ఆర్డర్ భారీగా పరుగులు చేయాల్సిందే. షమీ వేగంగా కోలుకొని ఆసీస్ వచ్చేందుకు ప్రయత్నిస్తున్నాడు. అతడిని ఎదుర్కోవడం చాలా కష్టం. ఇక బుమ్రా గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. అతడితోపాటు సిరాజ్ ఆసీస్ పిచ్‌లపై చెలరేగుతాడు. వారిద్దరిని తట్టుకొని ఆసీస్ బ్యాటర్లు నిలదొక్కుకుంటే పరుగుల వరద పారించే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఆసీస్ గడ్డపైనే వారు విజేతలుగా నిలిచి ట్రోఫీలను కైవసం చేసుకున్నారు. ఇక్కడ ఆ జట్టు చాలా బాగా క్రికెట్ ఆడిన సందర్భాలూ ఉన్నాయని వార్నర్ వెల్లడించాడు.

# వార్మప్ మ్యాచ్‌లతో జూనియర్లకు మేలు

## బిసిసిఐకి సూచించిన గవాస్కర్

బోర్డర్ – గావస్కర్ ట్రోఫీ కోసం టీమిండియా మరికొన్ని రోజుల్లో ఆస్ట్రేలియాకు వెళ్లనుంది. అయితే, టీమ్ఇండియా వార్మప్ మ్యాచ్‌ను తొలుత బీసీసీఐ రద్దు చేసింది. సోషల్ మీడియా వేదికగా బీసీసీఐ నిర్ణయంపై కామెంట్లు వచ్చాయి. అక్కడి పిచ్ పరిస్థితులను అర్థం చేసుకోవడానికి అవకాశం కోల్పోయే ప్రమాదం ఉన్నట్లు అభిమానులు చెబుతున్నారు. ఇదే అభిప్రాయాన్ని క్రికెట్ దిగ్గజం సునీల్ గావస్కర్ కూడా వెల్లడించాడు. దీనిపై బీసీసీఐ పునరాలోచన చేయాలని సూచించాడు. సీనియర్లకు అవసరం లేకపోయినా.. కొత్త కుర్రాళ్లకు అక్కడి పరిస్థితులపై అవగాహన వచ్చేందుకు ఈ వార్మప్ మ్యాచ్‌లు ఉపయోగపడతాయని తెలిపాడు. ఆసీస్ పర్యటనలో వార్మప్ మ్యాచ్ ఉండాలని బలంగా కోరుకుంటా. టెస్టుల మధ్య వ్యవధి ఉన్నప్పుడు.. ఇలాంటివి చాలా ఉపయోగపడతాయి. సీనియర్లకు అవసరం లేకపోవచ్చేమో కానీ.. కుర్రాళ్లకు ఉండాల్సిందే. యశస్వి జైస్వాల్, సర్ఫరాజ్ ఖాన్, ధ్రువ్ జురెల్ వంటి యువ బ్యాటర్లకు అవసరం. అక్కడి రాష్ట్రస్థాయి జట్టుతోనైనా వార్మప్ ఆడే అవకాశాన్ని కల్పిస్తే బాగుంటుందని గావస్కర్ వెల్లడించాడు. తొలి టెస్టు లేదా రెండు మ్యాచ్‌లకు కెప్టెన్ రోహిత్ శర్మ అందుబాటులో ఉండకపోవచ్చు. ఇప్పటికే అభిమన్యు ఈశ్వరన్‌ను మరో ఓపెనర్‌గా తీసుకున్న సంగతి తెలిసిందే. కివీస్‌తో ఓటమి చవిచూసిన భారత్ ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు చేరే అవకాశాలను సంక్లిష్టం చేసుకుంది. ఇప్పుడు ఆసీస్‌పై 4–0 తేడాతో గెలవాల్సి ఉంది. ఒక్క మ్యాచ్ ఓడినా ఫైనల్ అవకాశాలు తగ్గిపోతాయి.

# సీరిస్ ఓటమితో గంభీర్‌పై ఒత్తిడి

## బిసిసిఐ ప్రశ్నలకు సిద్ధం కావాల్సిందే

ముంబై,నవంబర్4(తెలంగాణవీణ):

టీమిండియా హెడ్ కోచ్ గౌతం గంభీర్ ఏ విషయం మీదైనా తన అభిప్రాయాలను నిక్కచ్చిగా చెబుతాడు. తన స్టైల్‌లో సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు దూసుకెళ్తుంటాడు. అలాంటోడికి ఇప్పుడు పెద్ద చిక్కే వచ్చి పడింది. దేనికీ వెరవని గౌతీ ఇప్పుడు భారత క్రికెట్ బోర్డుకు భయపడుతున్నాడని తెలుస్తోంది. అతడికి తప్పించుకునే ఛాన్స్ కూడా లేకుండా పోయింది. ఎలాగైనా సమాధానాలు చెప్పి తీరాల్సిన పరిస్థితి ఏర్పడింది. రాహుల్ ద్రవిడ్ నిష్క్రమణ తర్వాత ఏరికోరి మరీ గంభీర్‌ను కోచ్ పదవి కోసం తెచ్చుకుంది బీసీసీఐ. శ్రీలంకతో వన్డే సిరీస్‌లో టీమ్‌కు ఓటమి ఎదురైనా అతడికి అండగా నిలిచింది. అయితే ఇప్పుడా పరిస్థితి లేదు. న్యూజిలాండ్ చేతుల్లో సొంతగడ్డ మీద 0–3తో వైట్‌వాష్ అయింది టీమిండియా. ఘోర పరాజయంతో జట్టు మీద నలువైపుల నుంచి తీవ్ర విమర్శలు వస్తున్నాయి. దీంతో గంభీర్ పవర్స్ కట్ చేసేందుకు బోర్డు సిద్ధమవుతోందని వినిపిస్తోంది. కివీస్ సిరీస్‌పై పోస్ట్‌మార్టం చేసేందుకు రెడీ అయిందని.. అందులో భాగంగానే గౌతీతో పాటు ఇతర కోచింగ్ స్టాఫ్‌తో త్వరలో బీసీసీఐ పెద్దలు సమావేశం కానున్నారని క్రికెట్ వర్గాల్లో వినిపిస్తోంది.






# న్యూజిలాండ్‌తో ఓటమితో టీమిండియాపై ఒత్తిడి

## ఆస్ట్రేలియాతో సీరిస్‌లో గట్టిగా నిలబడక తప్పదు

### మాజీ క్రికెటర్ హర్భజన్‌సింగ్ అభిప్రాయం

ముంబై,నవంబర్4(తెలంగాణవీణ): న్యూజిలాండ్‌తో టెస్టు సిరీస్ ఓడిపోయాక భారత్‌పై ఒత్తిడి పెరగడం సహజం అని భారత మాజీ క్రికెటర్ హర్భజన్‌సింగ్ అభిప్రాయపడ్డాడు. మున్ముందు ఆస్ట్రేఇయా పర్యటనలో ఇంకా కఠిన సవాళ్లు ఎదురుకానున్నాయి. అయితే, లోపాలు బయటపడటం కూడా మంచిదే. తర్వాత సిరీస్‌లో మెరుగుపర్చుకొనేందుకు అవకాశం ఉంటుంది. స్పిన్‌ను ఆడటంలో భారత బ్యాటర్లు ఇబ్బందిపడ్డారు. చివరి మ్యాచ్ కూడా కేవలం మూడు రోజుల్లోనే ముగిసింది. ఇది టెస్టు క్రికెట్‌కు మంచిది కాదు. టెస్టు ఐదు రోజుల పాటు సాగి ఫలితం వస్తే ఆ మజానే వేరు. భారత బ్యాటర్లు ఇలా ఆడతారని ఎవరూ ఊహించి ఉండరని హర్భజన్‌సింగ్ వ్యాఖ్యానించాడు. కివీస్‌తో సిరీస్‌లో మాదిరిగా విరాట్, రోహిత్ ఆడితే ఆసీస్‌పైనా విజయం సాధించడం కష్టమేనని క్రికెట్ వ్యాఖ్యాత హర్షా భోగ్లే తెలిపాడు. ఈమేరకు సోషల్ మీడియా వేదికగా వారిద్దరి గణాంకాలతో చేసి పెట్టిన పోస్టు వైరల్‌గా మారింది. కివీస్‌తో మూడో టెస్టులో కెప్టెన్ రోహిత్ శర్మ ఇంకాస్త సమయం క్రీజ్‌లో ఉంటే బాగుండేదన్న అభిప్రాయం అభిమానుల్లో ఉంది. నిర్లక్ష్యంగా ఆడటం వల్లే ఓటమి ఎదురైందనే కామెంట్లూ వచ్చాయి. భారత మాజీ క్రికెటర్ సంజయ్ మాత్రం వాటిని కొట్టిపడేశాడు. నేనెప్పుడూ రోహిత్ నిర్లక్ష్యంగా ఆడతాడని అనను. అతడు దూకుడుగా ఆడి పరుగులు రాబట్టాలని చూస్తాడు. డిఫెన్స్‌పై అతడికి నమ్మకం తక్కువ. అందుకే, వేగంగా రన్స్ చేసి ప్రత్యర్థిపై ఒత్తిడి తేవాలని అనుకుంటాడు. ఈక్రమంలో కొన్నిసార్లు ఔట్ అవుతూ ఉంటాడు. డిఫెన్సివ్‌గా ఆడకపోవడమే రోహిత్ ప్రధాన సమస్యని మంజ్రేకర్ వ్యాఖ్యానించాడు.

# పంత్‌పై న్యూజిలాండ్ మీడియా ప్రశంసలు

## రోహిత్ ఆటతీరుపై విమర్శలు

భారత్‌పై చరిత్రాత్మక టెస్టు సిరీస్ గెలిచిన న్యూజిలాండ్ జట్టును ఆ దేశ మీడియా ఆకాశానికెత్తేసింది. అదే సమయంలో భారత్‌కు చెందిన ఇద్దరు క్రికెట్లరను హైలైట్ చేసింది. అందులో ఒకరు భారత కెప్టెన్ రోహిత్ శర్మ కాగా.. మరొకరు రిషభ్ పంత్. రోహిత్ నాయకత్వం, ఫామ్‌పై విమర్శలు వచ్చాయి. జట్టును సరిగ్గా నడపడంలో విఫలమైన రోహిత్ బ్యాటింగ్‌లోనూ తడబాటుకు గురికావడం అభిమానులను తీవ్ర నిరాశకు గురి చేసింది. ఇదేవిషయాన్ని కివీస్ మీడియా వేలెత్తి చూపింది. కీలక సమయంలో అనవసర షాట్లకు వెళ్లి వికెట్‌ను సమర్పించాడని ఆక్షేపించింది. ప్రత్యర్థిని తక్కువగా అంచనా వేయడం వల్లే ఈ పరిస్థితి వచ్చిందని కొన్ని మీడియా సైట్లు పేర్కొన్నాయి. మూడో టెస్టులో బ్యాటర్లంతా విఫలమైన సమయంలో రిషభ్ పంత్ దూకుడుగా ఆడి జట్టును గెలిపించేందుకు ప్రయత్నించాడు. దీంతో పంత్‌పై న్యూజిలాండ్ మీడియా ప్రశంసల వర్షం కురిపిస్తోంది. కేవలం 57 బంతుల్లోనే 64 పరుగులు చేసిన పంత్ ఆట అద్భుతంగా ఉందని అభినందించాయి.. దాదాపు 18 సిరీస్‌ల తర్వాత టీమ్ఇండియా పరాజయం చవిచూసింది. కేవలం ఇంగ్లండ్, ఆస్ట్రేలియా జట్లు మాత్రమే భారత్‌లో టీమ్ఇండియాను ఓడించాయి. ఇప్పుడు ఆ జాబితాలో న్యూజిలాండ్ చేరింది.

